19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శుక్రవారం | 31 అక్టోబరు 2025 | పేజీలు 8





### ప్రజలకు ఇబ్బందుల్లేకుండా తక్షణ చర్యలకు ఆదేశాలు

### వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు పార్థసారథి, గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి

# మేమున్నాం.. అధైర్యపడొద్దు

పర్చూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గం తీవ్రంగా దెబ్బతింది. పలు గ్రామాలు వరద ముంపుకు గురై ఇళ్లు, పంట పొలాలు నీటమునిగిపోయాయి. రోడ్లు, కాలువలు దెబ్బతిన్నాయి. పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించడానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిసి గురువారం వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు. వరదలతో తీవ్రంగా ప్రభావితమైన పర్చూరు, కారంచేడు, చిన్నగంజాం మండలాల్లో రోడ్లు, పంటలను పరిశీలించిన వారు రైతులకు ప్రజలకు అండగా



ఉంటామని ముందుకు సాగారు. గ్రామాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకొని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఎవరూ ఆందోళన చెందకండని మంత్రులు ఎమ్మెల్యే ఏలూరి హామీ ఇచ్చారు.

పర్యటనలో అన్నంబొట్లపాలెం రైతులు తమ గ్రామానికి కలిసే బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి స్పందిస్తూ రహదారుల శాఖ అధికారులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తిమ్మరాజుపాలెం వద్ద పైపులు నిర్మాణం తక్షణం ప్రారంభించాలని మంత్రి, ఎమ్మెల్యే ఏలూరిలు ఆదేశించారు. అలాగే, పర్చూరు సబ్‌స్టేషన్ వద్ద డ్రైనేజ్ పైపులు ఏర్పాటు చేయాలని రైతుల వినతిని పరిశీలించి అధికారులు వెంటనే

మిగతా 6లో

# అన్నదాతలకు అండగా ఉంటాం

### నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం

### సీఎం చంద్రబాబు అప్రమత్తతతో తప్పిన ముప్పు

### నష్టపోయిన పంటల పరిశీలించిన మంత్రి గొట్టిపాటి



పంగులూరు, మేజర్‌న్యూస్: తుపాను కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను ఆయన గురువారం మండలంలోని బూద వాడ, కోటపాడు, కొండమూరు గ్రామాల్లో పరిశీలించారు. మొదట బూదవాడ గ్రామంలోని ధనలక్ష్మి కాలనీలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలించారు. చెరువుకట్టు బలహీనంగా ఉందని స్థానికులు తెలియజేయడంతో, కట్టను పటిష్టంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల మధ్య నిలిచిన నీటిని పరిశీలించి వాటిని త్వరగా బయటికి పంపించే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామ పొలాల్లో దెబ్బతిన్న మినుము, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో ఈ రెండు పంటలు సాగయ్యాయి, ఈకేవైసీ చేయించారా, ఈ క్రాపు ఎంతమంది చేయించారు. ఎంతమంది మిగిలి ఉన్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేవైసీ విషయమై

మిగతా 6లో


### పెనుమూడి వద్ద కృష్ణానదికి

# పెరుగుతున్న వరద

### పరిశీలించిన బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్

రేపల్లె, మేజర్‌న్యూస్: పెనుమూడి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలో అధిక వర్షపాతం నమోదైందని తెలిపారు. ఎగువ నుండి వస్తున్న వరద నీటిని దిగువ ప్రాంతాలకు వదులుతున్న నేపథ్యంలో కృష్ణానదిలో వరద ప్రవాహం ఎక్కువైందని తెలిపారు. దీని కారణంగా ప్రకాశం బ్యారేజీ నుండి నీటిని వదులుతున్నారని, ప్రస్తుతం కృష్ణానదిలో 5.67 లక్షల క్యూసెక్కుల వరద నీరు

మిగతా 6లో



### ముందుచూపుతోనే

# ఒంగోలు సేఫ్



- పోతురాజుకాలువ పూడికతీతతోనే తప్పిన పెను ప్రమాదం
- 'మొంథా' తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం
- ప్రభుత్వ అధికార యంత్రాంగం పనితీరుకు అభినందనలు
- 15 డివిజన్ల పరిధిలో 54 కాలనీల్లోకి వరద నీరు
- పునరావాస కేంద్రాలకు తరలింపు, అనునిత్యం పర్యవేక్షణ
- మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తాం, రేషన్ సరుకులు అందజేస్తాం
- విపత్తులను ఎదుర్కొనేలా ఒంగోలును అభివృద్ధి చేస్తాం
- రూ.250 కోట్లతో పోతురాజుకాలువ, నల్లకాలువ అభివృద్ధికి ప్రతిపాదనలు
- సోషల్ మీడియాలో అసత్య విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు
- మీడియాతో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నడూలేని విధంగా మొంథా తుపాను విజృంభించినప్పటికీ అధికార యంత్రాంగం, కూటమి శ్రేణులు సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2010లో లైలా తుఫాన్ ఎంత బీభత్సాన్ని సృష్టించిందో.. అంతకన్నా మొంథా విలయతాండవం చేసిందన్నారు. ఎన్నడూలేని విధంగా అత్యధిక శాతం వర్షపాతం నమోదయ్యిందన్నారు. సంతనూతలపాడు, పేర్నమిట్ల సమీపంలో ఉన్న చెరువులు పొంగి ఒంగోలులోని పోతురాజుకాలువకు వరద పోటెత్తిందన్నారు. ఈ క్రమంలో నీటి సామర్థ్యం పెరిగి పొంగి పొర్లి సమీప కాలనీల్లోకి భారీగా వరద నీరు వచ్చినట్లు వివరించారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీలు సూచనలతో అధికార యంత్రాంగం అనునిత్యం సహాయ చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు ఫోన్ చేసి ఇక్కడ పరిస్థితి అడిగి తెలుసుకున్నారన్నారు. ఆరు నెలలు ముందు పోతురాజుకాలువ పూడిక తీయడం వలనే పెను ప్రమాదం తప్పిందన్నారు. లేకుంటే నీటి పారుదల లేక

మిగతా 6లో

# అరటి, కంద పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



కొల్లూరు, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులు ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలియజేశారు, గురువారం మండలంలోని దోనేపూడి పోతర్లంక తిప్పలకట్ట పలు గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు దాదాపు నియోజకవర్గంలో వరి పంట సగానికి పైగా దెబ్బతిన్నని అదే రీతిలో హార్టికల్చర్ పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు అనేక చోట్ల అరటి తోటలో నేలకొరి రైతులకు చివర నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు, కందపంట చేతికి వచ్చే సమయంలో తుఫాను కారణంగా దెబ్బతిన్నాయన్నారురాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు మూలంగా ఇటువంటి ప్రాణ నష్టం లేకుండా తుఫాను ఎదుర్కోగలిగామని వీచిన గాలులకు పంటలు నేలకొరిగాయి అన్నారు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంట నష్టం అంచనాలు చేయాలని అధికారులు ఆదేశించారని అన్నారు, అధికారులు పంట నష్టం ఎన్యుమరేషన్ పూర్తి అయిన తర్వాత రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారురైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఆనందబాబు రైతులకు భరోసాని ఇచ్చారు, ఆయనతోపాటు పార్టీ నాయకులు డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్, మైనేని మురళీకృష్ణ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, గుమ్మడి శివ, వ్యవసాయ శాఖ అధికారులు హార్టికల్చర్ అధికారులు ఉన్నారు.



## వర్షపు నీరు బయటకు పంపుతున్న అధికారులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షంతో అడవులదీవి పంచాయితీలో గ్రామాలలో ఉన్న సిసి రోడ్లు, డొంకలు నీటతో ముంపుకు గురయ్యాయి. ఈ ప్రభావంతో గ్రామాల్లో ఉన్న ప్రజల సౌకర్యార్థం ఇబ్బందిగా మారడంతో గత రెండు రోజుల నుండి అడవలదీవి గ్రామంలో స్థానిక సర్పంచ్ మరియు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొంటి శ్రీనివాసరావు మరియు కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్, రహదారి మరియు జిల్లా పరిషత్ పాఠశాల , గుణ్ణం తిప్ప రహదారులు పై నిలిచి ఉన్న వర్షపు నీటిని మరియు చెట్లను జెసిపి సహాయంతో తొలగించి గ్రామ ప్రజల ఇబ్బంది లేకుండా సేవలందించారు.



## నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: మండలం పెనుమూడి గ్రామంలో గల కృష్ణానదికి ప్రకాశం బ్యారేజ్ నుండి వరదనీరు విడుదల చేసినందున పెనుమూడి గ్రామంలో గల పల్లిపాలెం కృష్ణా నది పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మొర్ల శ్రీనివాసరావు సూచించారు. గురువారం పెనుమూడి వద్ద గల కృష్ణ నది పరివాహక ప్రాంతాన్ని ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడుతూ కృష్ణా నదిలోకి మత్స్యకారులు వేటకు కృష్ణ నది ఒడ్డుకు ప్రజలను వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభ్యర్థి అధికారి సిహెచ్ రవిబాబు, ఆర్ ఐ పెదలంక రాంబాబు, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీరు నిలబడిన పొలాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

తాళ్ళురు, మేజర్‌న్యూస్: వరిపంట పూత దశ నుండి కోత దశలో ఉన్న వరి పొలాల్లో, నీరు నిలవడం వలన గింజ మొలకెత్తే అవకాశం ఉంది గనుక, పొలంలో నీటిని తక్షణమే తీసివేయాలని మండలవ్యవసాయ అధికారిబి ప్రసాదరావు. తెలిపారు – తురకపాలెం, దారంవారి పాలెం, మన్న పల్లి గ్రామల్లో క్షేత్ర పర్యటనలో భాగంగా, అధిక వర్షాలకు, నీరు, నిలిచిన కయ్యలను, పంట పడిపోయిన చోట, నిలబెట్ట కట్టాలి , నీటిని తొలిగించిన తరువాత, ప్రొపిన్నజిల్ ఎకేరానికి, 200 మి.లీ చొప్పున పిచికారి చేసినచో గింజ రంగు మారకుండా మరియు పొడ తెగులు, . మానిపండు తెగులు రాకుండా నివారించవచ్చని ఏవో ప్రసాదరావు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్ భట్టిప్రోలు మండలంలోని అద్దేపల్లి పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది.స్థానిక పోలీసుల కథనం ప్రకారం గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఎన్ హెచ్ 216 మార్గం లో రేపల్లెకు వెళ్తున్న చెరుకుపల్లి మండల తహశీల్దార్ కారు(ఏపీ 39 ఆర్ ఎన్ 81 99) డ్రైవర్ తోటకూర చైతన్య డ్రైవ్ చేస్తూ భట్టిప్రో లు సర్వీసు రోడ్డు నుంచి వస్తున్న బైక్(ఏపీ 39 డిఆర్ 37 57)ను ఢీకొ ట్టాడు.బైక్ నడుపుతున్న ఆరాధ్యుల సుబ్రహ్మణ్యం ఎడమ కాలు విరి గింది.108 వాహనంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. క్షతగాత్రుడు బైక్ పై ఆళ్ల మధు కూడా ఉన్నాడు.వీరిది చెరుకుపల్లి మండ లంలోని కనగాల గ్రామం. ప్రమాదానికి కారణమైన తహశీల్దార్ కారు డ్రైవర్ చైతన్య గుంటూరు బ్రహ్మానందం స్టేడియం ప్రాంతానికి చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు. కేసును భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల వసతులపై రాజీ ఉండకూడదు: ఎంఈఓ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారి ఎం.డి. ఖాసీం గురువారం నాడు పుల్లలచెరువు మండల కార్యాలయానికి సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యాలయంలో వసతి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థుల వసతి విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థుల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి చేర్చుతూ తగిన పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేక శిక్షణ ద్వారా మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు.10వ తరగతి విద్యార్థుల గణిత సామర్థ్యాలను ఆయన స్వయంగా పరిశీలించి, ముఖ్యమైన అంశాలను బోధించారు. "భవిష్యత్తుకు పునాది అయిన 10వ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ర్యాంకులు సాధించి, జిల్లాలోనే పుల్లలచెరువు కేజీబీవీని అగ్రస్థానంలో నిలపాలి" అని ఆయన ప్రోత్సాహమిచ్చారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమర్థంగా వినియోగించి విద్యలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ లిల్లీ ప్రకాష్ వాణి,ఉపాధ్యాయులు, సిఆర్పి హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ డ్రోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తర్లు పాడు, మేజర్‌న్యూస్: మండలంలో నికలు జువ్వలపాడు, గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా ఎనిమిది లక్షల రూపాయల సబ్సిడీతో శ్రీ కోదండరామస్వామి గ్రూప్ కి పంటలపైపురుగుమందులుపిచికారి చేసుకోవటానికి అందజేశారు.ఈ అవకాశాన్ని రైతులు అందరూ ఉపయోగించుకావాలనిసూచించారు.కార్యక్రమంలో మార్కాపురం బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి జ్యోష్న దేవి, శాస్త్రవేత్త రమేష్ , ఏ ఈ ఓ దేవేంద్ర గౌడ్, వి హెచ్ ఏ సుస్మిత, గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నిజాంపట్నం, మేజర్ న్యూస్:మొంథా తుఫాను ప్రభావంతో నిజాంపట్నం మండలం తీర ప్రాంతమైన కొత్తపాలెంలో సుమారు 4 వందల నుండి 5 వందల మంది రైతులు వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా దెబ్బతిని కోట్ల రూపాయలు నష్టం వాటిందని రాష్ట్ర ప్రభుత్వం మరియు మత్స్య శాఖ అధికారులు వెంటనే పరిశీలించి ఆక్వా రైతులను ఆదుకోవాలని రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొపనాతి నాగబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన రొయ్యల చెరువులను పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాను ప్రభావంతో 100 నుండి 150 ఎకరాలలో వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా నీట మునిగి కోట్లాది రూపాయలలో నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోకపోతే ఆక్వా రైతుల కుటుంబాలు రోడ్డున పడవలసి వస్తుందని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నా రత్నబాబు, పార్టీ నాయకులు శ్రీనివాస్, ఆక్వా రైతులు అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాతి ముఖ మండపం నిర్మాణానికి విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు రాతి ముఖ మండపం నిర్మాణానికి 1,01,1 16 రూపాయలు విరాళంను పంగులూరు మండలం భగవాన్ రాజుపాలెంకు చెందిన రావిపాటి వీరాంజనేయులు పద్మావతి దంపతులు, వీరి కుమారుడు వీరేంద్ర , కోడలు హిమ బిందు, మనుమడు మనోజ్ కుమార్ లు సింగరకొండ దేవస్థానం పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావు కు అందజేశారు. దాతలకు తీర్థ ప్రసాదములు ఇచ్చి వారిని సన్మానించి స్వామి వారి పటం అందజేశారు.

## ప్రజాసంక్షేమంలో కూటమి ఆదర్శం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిరంతరం పనిచేస్తూ ఆదర్శంగా నిలిచినట్లు మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివా సులు,పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంక టాద్రి అన్నారు. ఇటీవల తుఫాన్ ప్రభావం కార ణంగా ఇబ్బందులు పడిన నాలుగు ఎస్టీకు టుంబాలకు ప్రభుత్వం అందజేసిన నిత్యావసర సరుకులు సీఎస్ పురం వి.ఆర్.నగర్ రేషన్ దుకాణం వద్ద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం హెచ్చరికల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా రాష్ట్రంలో ప్రమాదాలు జరగకుండా కిందిస్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారులను అప్రమత్తం చేసి ప్రజల భద్రత లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మంత్రులు నాయకులు నిరంతరం పనిచేసి తగిన చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, బత్తుల వెంకటాద్రి, జె.లక్ష్మీదేవి, బత్తుల(శ్రీను(డీలర్) రవీంద్ర, మోహనరావు, వీఆర్వోలు మాల్యాద్రి, విష్ణునారాయణ, సిబ్బంది మస్తాన్, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో బాలింతకు వైద్యం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కటకానిపల్లి గ్రామంలో మొన్న భారీ వర్షంలో కటకానిపల్లె గ్రామానికి చెందిన చిన్నబోయిన రాజీ భర్త రాజాలాల్ బాలింతకు జ్వరం ఎక్కువగా ఉన్నందున దోర్నాల ఆసుపత్రికి తీసుకొని పోవడానికి చిన్న దోర్నాల తీగలేరు ఉధృతంగా పారుతున్నందున గ్రామ ఆశా వర్కర్ వెలుదండ రాజరాజేశ్వరి బాలింతను వారి సొంత ఖర్చుతో ప్రైవేట్ వాహనంలో చికిత్స నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్ళినారు. వారి కుటుంబ సభ్యులు ఆమెకు అభినందించారు. వెలుదండ రాజరాజేశ్వరి భర్త దోర్నాల మండలం రెవిన్యూ శాఖలో పనిచేస్తున్నారు.






# ముందస్తు చర్యలు వలనే నష్ట నివారణ

**దెబ్బతిన్న పొలాలు రోడ్లు బ్రిడ్జిలు పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి**

**సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి మేజర్‌న్యూస్: తుఫాన్ తాకిడికి కుండపోత వర్షంతో దర్శి నియోజకవర్గంలో జరిగిన పంట నష్టాలు, ప్రభుత్వ ఆస్తు నష్టాలు ప్రజలకు జరిగిన ఇబ్బందుల నేపథ్యంలో దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బాధితులకు బాసటగా మూడవ రోజు కూడా నియోజకవర్గంలోని ఊరూరా తిరుగుతూ బాధితులకు భరోసానిచ్చారు. పంట పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడి జరిగిన నష్ట నివారణ చర్యలకు అవసరమైన ఆదేశాలను అధికారులకు అందజేశారు. పునరావాస కేంద్రాలకు వెళ్లి బాధితులకు ఓదార్పునిచ్చారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్లి నేనున్నానంటూ అధికారులను తీసుకువెళ్లి ప్రజలకు ఊరటగా నిలిచారు. ఈ సందర్భంగా పంట



పొలాల నుండి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఈ తుఫాన్ సందర్భంగా మరోసారి మన పాలకులు అయినా అధినేతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చం నాయుడు నిరూపించారని ఆమె వారికి ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో తుఫాన్ బీభత్సం సృష్టించినప్పటికీ ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించకుండా కునుకు లేకుండా ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబు రాత్రంతా మేల్కొని అధికారులు ఆదేశాలిస్తూ ప్రజాప్రతినిధులను, నేతలను అప్రమత్తం చేసారని అన్నారు. వరి, పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించడం రైతులకు మన కూటమి ప్రభుత్వం మరోసారి అండగా నిలిచిందని చెప్పవచ్చు. అదేవిధంగా ఇతర అపరాల పంటలకు ఎకరాకు రూ.15,000లు నష్టపరిహారాన్ని ప్రకటించింది. అంతేకాక అన్ని గ్రామాలలో పంట నష్టాలపై ఆస్తి నష్టాలపై నివేదికలు



అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల ఇవ్వడం ప్రజా ప్రభుత్వం లో ప్రజలకు నేతలు సేవకులుగా పనిచేస్తే ఇలానే ఉంటుందని మరోసారి రుజువయింది మన నియోజక వర్గంలో కూడా నష్టాలపై సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా తెలియ జేశారు. కురిచేడు మండలం బోధనంపాడు గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంక్ కుప్పకూలగా వెళ్లి డాక్టర్ లక్ష్మి పరిశీలించారు. ముండ్లమూరులోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉంటున్న వరద భాధితులనుఆమె పరామర్శించారు. ముండ్లమూరు మండ లం, ముండ్లమూరు తమ్మలూరురోడ్‌లోని చిలకలేరు వాగు దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. దర్శి అద్దంకి ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పై చిలకలేరు వాగును పరిశీలించారు. ఉమామహేశ్వరపురం చింతలపూడి గ్రామంలో తుఫాన్ ప్రభావంగా తెగిపోయిన పంచాయతీ రాజ్ రోడ్డు అదేవిధంగా దెబ్బతిన్న పంచాయతీ ప్రహరీ గోడను పరిశీలించారు. ముండ్లమూరు గ్రామంలో తుఫాన్ ప్రభావంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మరియు నేలకొరిగిన మిరప పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. తాళ్లూరు మండలం, ముండ్లమూరు తాళ్లూరు వెళ్లే విఠలాపురం గ్రామం వద్ద డోర్నపు వాగు పరిశీలించి రాకపోకలకు అంతరాయం లేకుండా సహాయక చర్యలు చేపట్టారు.



# మోంథా తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని విఘ్నేశ్వర, న్యూ కెపాల్, జగనన్న కాలనీల్లో దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సురేంద్ర మాట్లాడుతూ మోంథా తుపాన్ ధాటికి ప్రజలకు భారీ నష్టం వాటిల్లింది. గురువారం తుపాను వల్ల నష్టపోయిన కొన్ని కాలనీల్లో సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడటం జరిగింది. వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకోవాలని



కోరాము. నీటి తో మునిగిన పోయిన కాలనీల్లో నీటిని తొలగించాలని అలానే మూడు రోజుల నుండి కరెంటు లేకపోవడంతో చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే కరెంటు వచ్చే ఏర్పాటు చేయాలని సూచించాము. నీట మునిగిన మగ్గాలు సాధారణ స్థితికి రావాలంటే కనీసం 15రోజులు పడుతుందని, చేనేత పని యధావిధిగా కోనసాగించాలంటే తడిచిన నూలు పడుగు, పేక, పనిముట్లు కూడా పనికిరావు కనుక చేనేత ఉపాధి పునరావృతం చేయడానికి ప్రతి మగ్గానికి దాదాపు 25 వేలు ఖర్చు అవుతుంది కనుక విపత్తు నిర్వహణ నిధులు నుండి నష్టపోయిన పోయిన చేనేత కుటుంబానికి 25 వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పన్నెం వెంకట సుబ్బారావు, బీరక సురేష్, పన్నెం మల్లి, పరమేశ్వర రావు, శ్రీనివాసరావు, ఆంజనేయులు, సాంబశివుడు, రంగారెడ్డి, వెంకటేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌ను పునరుద్ధరణ చేసిన సీఐ రామారావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో గత మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు అద్దంకి దర్శి ప్రధాన ముండ్లమూరు వేంపాడు రహదారిలో ముండ్లమూరు వేంపాడు మధ్య గల చిలకలేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బ్రిడ్జిపై విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి తారు ఉబ్బింది. దర్శి సిఐ వై.రామారావు జెసిబితో రోడ్‌ను చదువును చేయించారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను సంబంధిత శాఖ అధికారులతో కలసి క్రేన్ సాయంతో స్తంభాలను లేపి రాకపోకలను పునరుద్దించారు. గురువారం ఉదయం వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. గత మూడు రోజుల నుండి రెండువైపులా పోలీస్ సిబ్బంది ఏర్పాటుచేసి వాగు వద్దకు ఎవరికి వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## మొంథా తుఫాన్ తెచ్చిన ముప్పు

**ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తా:సర్పంచ్**

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ కట్ట తెగి యడవల్లి గ్రామంలోని పంట పొలాల్లోకి చేరిన వరద నీరు పంట పొలాలు వరదనీటిలో పూర్తిగా మునిగిపోయాయి. యడవల్లి గ్రామ సర్పంచ్ యేర్వ మల్లికార్జునరెడ్డి ప్రజలను రైతులని అప్రమత్తం చేశారు. రైతాంగానికి తీవ్ర నష్టాల పాలు చేసిందని పంట పొలాలలో నీరు చేరి పంటలన్నీ సచ్చుపడిందని తెలిపారు.ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని రైతులకు భరోసా కల్పించారు.

## ఒంగోలులో పర్యటించిన జోనల్ స్పెషల్ ఆఫీసర్ సిసోడియా

**పోతురాజు కాలువ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలన**

ఒంగోలు, మేజర్‌న్యూస్:సీనియర్ ఐఏఎస్ అధికారి, జోనల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్.పీ. సిసోడియా గురువారం ఒంగోలులో పర్యటించారు. పోతురాజు కాలువ పరిసరాలలో మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టామని, రోడ్ల పైన, ఇళ్లలోనూ పేరుకుపోయిన బురదను తొలగించేందుకు ఫైర్ ఇంజన్లతో కడిగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ఈ పర్యటనలో సిసోరియా వెంట కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఇతరఅధికారులు ఉన్నారు.అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో సిసోరియా ప్రత్యేకంగా పరిస్థితిపై ప్రకాశం భవనంలో సమీక్షించారు. వర్షాలు తగ్గినందున పారిశుద్ధ్య పనులకు అధికప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.




## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : మిరియం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మొంథా తుఫాను వల్ల కరేడు గ్రామంలో సర్వి చెట్లు వేర్లతో సహా బయటికి వచ్చి వందల ఎకరాలు నేల పాలయ్యాయని, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ



ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు ప్రభుత్వానికి గురువారం విజ్ఞప్తి చేశారు. తుఫాను వల్ల రైతులు లక్షల్లో నష్టపో యారని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బృందాల ద్వారా న ష్టాన్ని అంచన వేసి రైతులకు పూర్తి న్యాయం చేకూరే విధంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే నాగేశ్వరరావు పొలాల్లో నష్టపోయిన సర్వీ తోటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## కమిషనర్‌గా పదోన్నతి పొందిన ఆకురాతిని అభినందించిన మంత్రి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పురపాలక సంఘ పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్ గ విధులు నిర్వర్తిస్తున్న ఆకురాతి రామచంద్రరావు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి కమిషనర్ గా ఎంపిక చేయడంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పదోన్నతి పొందిన ఆకురాతిని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు ఆర్ఐ ప్రసాదు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి పాలక మండల సభ్యులు జీవీ నాగేశ్వరావు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ గోగినేని పట్టాభి రామారావు తెలుగు యువత పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## నీట మునిగిన ప్రాంతాల్లో ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావం వలన పట్టణం 33వ వార్డు బాలకృష్ణాపురంలో నీట మనిగిన ప్రాంతాన్ని గురువారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు ఆ ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలు ఇబ్బందులు చూసి ఎమ్మెల్యే చలించిపోయారు. సందర్భంగా ఆయన దగ్గరే ఉండి ట్రాక్టర్ మోటార్ ద్వారా నీటిని డ్రైనేజ్ లోకి మళ్లించారు. మీరు అంత వెళ్లిపోయే వరకు దగ్గరుండి మళ్లించాలని పార్టీ పట్టణ నాయకులకు ఆదేశించారు.ఆయన వెంట పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రయ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీని, పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన ప్రజా ప్రతినిధులు

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మెంథా తుఫాన్ ప్రభావం వలన ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన సమర్థవంతమైన విధుల పట్ల, చెట్లు, కరెంట్ పోల్లు, హోర్డింగులు విరిగి పడిన సమాచారం తెలిసిన వెంటనే స్పందించి 20 నుండి 30 నిమిషాల లోపులో వాటిని పోలీస్ అధికారులు, సిబ్బంది తొలగించి ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వ్యవహరించిన విధానం, వేగంగా స్పందించి ప్రమాదాలకు గురైన 24 మందిని రక్షించిన తీరు పట్ల బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, సమాచార, పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు మాల కొండయ్య తదితర ప్రజా ప్రతినిధులు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ను చీరాల మండలం వాడరేవు లో కలిసి ప్రత్యేకంగా అభినందించారు.

# తుఫాన్ బాధితులకు ఎమ్మెల్యే ఉగ్ర భరోసా





పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ధాటికి ఊచకోతలైపోయిన బాధిత కుటుంబాలకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ధైర్యం నింపారు. దూబగుంట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో రెండు రోజులుగా తాత్కాలిక ఆశ్రయం పొందుతున్న 160 కుటుంబాల మధ్య గురువారం సాయంత్రం ఎమ్మెల్యే స్వయంగా హాజరై నిత్యావసర సహాయాన్ని అందించారు.టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయుండే శివశంకర్ ఆధ్వర్యంలో, తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు పర్యవేక్షణలో బాధితులకు 25 కిలోల బియ్యం, కేజీ చక్కెర, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, కేజీ ఆలుగడ్డలు, కేజీ ఉల్లిపాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి మీ బాధ నా బాధే ఎవ్వరూ ఇల్లు లేక నిరాశ్రయులుగా మిగలరాదు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పొజిషన్ సర్టిఫికెట్లు అందిస్తాం అని భరోసా ఇచ్చారు.గతంలో ట్రిపుల్ ఐటీ కోసం కేటాయించిన భూమిలో రెండు ఎకరాల స్థలాన్ని ఉపయోగించి లేఔట్ వేయాలని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తహసీల్దార్ వాసుదేవరావుకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు ఉన్నవారికి హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ప్రాంతంలో ఎవరు వాన, గాలిలో బాధపడకుండా చూడటం నా బాధ్యత అని ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నిర్వాసితులు తమ కష్టాలు ఇళ్ల సమస్యలను వివరించి గత ప్రభుత్వం మాటలకి మించి ఏం చేయలేదని వాపోయారు. వారిని ఓదారుస్తూ ఎమ్మెల్యే మీ కష్టం నాకు తెలుసు ఈసారి నిజమైన మార్పు చూపిస్తాం అని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు, ఎంపీడీవో వి.బ్రహ్మయ్య, ఆర్ఐ అజయ్ కుమార్, వీఆర్వో వెంకటస్వామి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సురేష్, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు దయిండే శివశంకర్, గ్రామ ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నేతలు ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, గుంటుపల్లి శ్రీనివాసులు, మెంటా నరసింహారావు, జాజం నాగేశ్వరరావు, పామూరు గ్రామ కమిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో చీరాల మండలంలోని పలు గ్రామాలు వరద నీట మునిగిపోవడంతో పరిస్థితిని స్వయంగా పరిశీలించిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.గురువారం ఆయన రామకృష్ణాపురం గ్రామంలో కుందేరు వాగు సమీపంలోని నీట మునిగిన ప్రాంతాలను సందర్శించారు. ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ప్రతి కుటుంబం వెంటే ఉంది. ఎక్కడైనా నీరు చేరిన ప్రాంతాలు ఉన్నా వెంటనే మోటర్లు ఏర్పాటు చేసి నీటిని తొలగించాలని అధికారులను ఆదేశించాను అని తెలిపారు.అదే విధంగా మాలకొండయ్య చీరాల నగర పరిధిలోని కొత్తపాలెం కాలవ కట్ట వద్ద వరద నీటితో మునిగిపోయిన పంటపొలాలను పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్న రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రైతులు నిస్సహాయంగా ఉండాల్సిన అవసరం లేదు. పంట నష్టపరిహారం అందించేందుకు త్వరితగతిన నివేదికలు సేకరించి ప్రభుత్వానికి పంపిస్తాం. పంట నష్టాన్ని అంచనా వేసి, ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే రోశయ్య బ్రిడ్జి సమీపంలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని మున్సిపల్ మరియు పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటనలో తహసీల్దార్ గోపి కృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు,పంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు అండగా కూటమి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురి సి పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కలిసి ఉలవపాడు1వ నెంబర్ రేషన్ షాప్ వద్ద గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ తుఫాను దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 3 రోజులుగా స్వయంగా అధికారులను ఎప్పటికప్పుడు అప్ర మత్తం చేస్తూ,రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిం చారని,ప్రజల భద్రత కోసం ఆయన చేస్తున్న కృషి అభి నందనీయమైందని, ఇలాంటి అనుభవజ్ఞుడు మన రా ష్ట్రానికి ముఖ్య మంత్రి గా ఉండటం మన అదృష్టమని తెలిపారు. నియోజక వర్గంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న తుఫాను బాధితుల కోసం కూటమి ప్రభుత్వం అందిస్తు న్న 25 కిలోల బియ్యం తోపాటు ఐదు రకాల నిత్యావ సర సరుకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పేద ప్రజలు వస్తూ ఉండకూడదనే నేపథ్యంలో నియోజకవర్గంలో సుమారు 3,500 మందికి బియ్యం నిత్యవసర వస్తువు లతోపాటు 3000 రూపాయలు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలను ప్రజలందరికీ అనువైన ప్రదేశాల్లో ప్లాట్లు ఇచ్చి హౌసింగ్ లోన్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు రామా యపట్నం లోని మత్స్యకారులతో మాట్లాడి సముద్ర తీర ప్రాంతాన్ని, కొట్టుకుపోయిన రొయ్యల చెరువులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరిబాబు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, మండలంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన కొండ్రు వీరాంజనేయులు కుమారుడి వివాహం సింగరకొండ రోడ్‌లోని కూకట్ల కన్వెన్షన్ హాల్‌లో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## గార్లపాటి వారి వివాహ వేడుకల్లో మంత్రి

అద్దంకి పట్టణంలోని 4వ వార్డుకు చెందిన గార్లసాటి శ్రీనివాసరావు – రాధారాణి దంపతుల కుమారుడు హేమ సాయికృష్ణ, మణిహారిక వివాహ వేడుకకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఉధృతంగా ప్రవహిస్తున్న నల్లమడ వాగు

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లామూడి వంతెన వద్ద ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తున్న నల్లమడ వాగును ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గురువారం పరిశీలించారు. సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలని అధికారులను ఆదేశించారు. పంట పొలాలు దెబ్బ తినకుండా ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వాగు కట్టలు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.



## బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని తుఫాన్ నగర్ 27వ చౌక దుకాణంలో గురువారం బాధితులకు జాయింట్ కలెక్టర్ నిత్వసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా బియ్యం, కందిపప్పు, లీటర్‌ఆయిల్, బియ్యం 25 కేజీలు, బంగాళదుంప ఉల్లిపాయలు కేజీ కేజీ పంచదార కేజీ తుఫాన్ బాధ్యతలకు పంపిణి చేశారు. అన్నీ ప్రాంతాల్లో తుపాన్ బాధితులకు పంపిణీ జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




# ఒంగోలు నగరపాలక సంస్థకు తుఫాన్ నష్టం రూ.19.91కోట్లు

**ప్రాధమిక అంచనాలు తయారు చేసిన ఒఎంసి అధికారులు**

**తుఫాన్ ప్రభావిత కాలనీలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు**

**అగ్నిమాపకశాఖ, కార్పొరేషన్ సిబ్బందితో ఇళ్లు, వీధులు, రోడ్లమీదకు చేరిన మురుగు తొలగింపు**

**పునరావాస కేంద్రాలలో కొనసాగిన సహాయక చర్యలు**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:
మొంథా తుఫాన్ ప్రభావంతో ఒంగోలు నగరపాలక సంస్థకు రూ.19.91కోట్లు నష్టం జరిగింది. ఈమేరకు కార్పొరేషన్ అధికారులు ప్రాధమిక అంచనాలు తయారు చేశారు. సుమారు 26.50 కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. ఇందుకుగాను రూ.15.20కోట్లు నష్టం వాటిల్లింది. 12 చోట్ల కల్వర్టులు, బ్రిడ్జీలు దెబ్బతిన్నాయి. వీటికి రూ.71.50 లక్షలు నష్టం వచ్చింది. 4.20 కిలో మీటర్ల మేర డ్రెయిన్లు దెబ్బతిన్నాయి. ఇందుకు గాను రూ. 2.40కోట్లు నష్టం వచ్చింది. 4 చోట్ల స్కూల్స్, భవనాలు, కమ్యూనిటి హాల్స్ దెబ్బ తిన్నాయి. వీటికి రూ.10లక్షలు నష్టం వచ్చింది. నగరంలో 320వీధి దీపాలు దెబ్బతిన్నాయి. ఇందుకు గాను రూ.20లక్షలు నష్టం వచ్చింది. 65 ప్రాంతాలలో జేసీబీలు, మోటర్లు, ఇతర వాహనాలు ఏర్పాటు చేసి డెబ్రీస్ పనులు చేపట్టారు. ఇందుకు గాను సుమారు రూ.1.30 కోట్లు ఖర్చు అయ్యింది. మొత్తంగా తుఫాన్ కారణంగా ప్రాధమిక అంచనాల ప్రకారం ఒంగోలు కార్పొరేషన్‌కు రూ.19.91 కోట్లు నష్టం వాటిలినట్లు కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు.

**ముమ్మరంగా పారిశుధ్య పనులు**

తుఫాన్ ప్రభావితకాలనీలలో చేరిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు అధికారులు గత మూడు రోజులుగా తీవ్రమైన కసరత్తు చేస్తున్నారు. దాదాపు 50కి పైగా కాలనీలలో తీవ్ర స్థాయిలో వర్షపునీరు వచ్చి చేరింది. కొన్ని ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరింది. ప్రధానంగా పోతురాజు కాలువ పరివాహక ప్రాంత కాలనీలలోనే ఎక్కుగా కాలనీలు నీటమునిగాయి. కాలనీలలో చేరిన నీటిని బయటకు పంపించిన అధికారులు ఆయా కాలనీలలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. వరద కారణంగా ఇళ్లు, వీధులు, ప్రధాన రోడ్ల మీదకు చేరిన మురుగును శుభ్రం చేయించారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది, కార్పొరేషన్ పారిశుధ్య విభాగం సిబ్బంది సమన్వయంతో ఫైర్ ఇంజిన్ల సాయంతో బురదను శుభ్రం చేసి ఆయా ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లారు. ఎక్కువగా నీరు నిలిచిన కాలనీలలో పారిశుధ్య సిబ్బంది స్పెషల్ శానిటేషన్ పనులు చేపట్టారు. గ్యాంగ్ వర్కు చేసి కాలనీలను పూర్వ పరిస్థితులకు తీసుకు వచ్చారు. యుద్ధప్రాతిపదికన తీసుకున్న ఈ చర్యలపట్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వివిధ కాలనీలలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నగరమేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఏసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్యలు పర్యవేక్షించారు.

**కొనసాగిన సహాయక చర్యలు**

నీట మునిగిన కాలనీలు, పునరావాస కేంద్రాలలో గురువారం కూడా సహాయక కార్యక్రమాలు కొనసాగాయి. లోతట్టు కాలనీలలో వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చిన ప్రజలకు ఇంటింటికి బోజనం, వాటర్ బాటిళ్లు అందజేశారు. పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి అన్నీ రకాల వసతులు కల్పించారు.

## జిల్లాలో పంట నష్టంపై నివేదికలు తయారు చేయాలి

### కలెక్టర్ వినోద్‌కుమార్



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల పంట నష్టాలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ విసీ హాల్‌లో తుఫాను ప్రభావంవల్ల దెబ్బతిన్న పంట నష్టాల అంచనాలు, కృష్ణా నది, నల్లమడ కాలువలు ప్రవాహం ఎక్కువగా ఉన్నందున తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యానవన పంటల వివరాలను తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన పంటలు నష్టపోయిన రైతుల వివరాలను పారదర్శకంగా తయారు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో తుఫాను తగ్గినప్పటికీ కృష్ణానది పరివాహక ప్రాంతంలో ప్రవాహం పెరిగినందున, గుంటూరు జిల్లా నుండి వచ్చే నల్లమడ వాగు ప్రవాహం పెరిగినందున చుట్టుపక్కన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది నుండి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నందున భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రేపల్లె బట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## పంటలను పరిశీలించిన అధికారులు



దొనకొండ, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ఆచార్య ఎన్‌జి రంగ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం మరియు దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం వారితో కలిసి తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పత్తి కంది పొగాకు పంటలను పరిశీలించారు. పంటలలో నిలిచిన నీటిని కాలువలు ద్వారా బయటికి పంపించాలన్నారు. అలాగే తగు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.వరప్రసాద్, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ఏవో బాలకృష్ణ నాయక్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని చంగల్ రాయుడు తోటలో తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు కూచిపూడి ఝాన్సీ రాణి దంపతులచే గురువారం ఏర్పాటుచేసిన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేషన్ నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పట్టణం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాస రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరు శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర నాటక కళాపరిషత్తు డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, తెలుగుదేశం పార్టీ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, కూచిపూడి శ్యాంసుందర్, పల్లం సరోజిని, జీవన్, షాలెహ రాజు, బాపట్ల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జిట్టా ప్రమీలా రాణి, పేరం గరుడాచలం నాయుడు, తూర్పు సత్రం చైర్పర్సన్ లేళ్ళ తులసి కుమారి పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు బాసటగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్లూరు నుండి ముండ్లమూరు వెళ్లే విఠలాపురం గ్రామం వద్దఆర్ అండ్ బి రోడ్డు పై డోర్నపు వాగు తుఫాన్ ప్రభావంగా విపరీతమైన నీటి ప్రవాహంతో గత రెండు రోజులుగా రాకపోకలకు అంతరాయం ఏర్పడగా దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అక్కడకి చేరుకొని జేసీబీ పిలిపించి సహాయక చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటక కళాపరిషత్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, మన్నే పల్లి సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి.(సమర) మానం రమేష్, గొల్లపూడి వేణుబాబు, సాగర్. ఆర్ వెంకట్రావు పిన్నిక రమేష్. ఐ.శ్రీనివాస్ రెడ్డి. కళ్యాణ్ చక్రవర్తి ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావ ఎంపీడీఓ పి.అజిత తాసిల్దార్ రమణారావు ఎంఈఓ సుబ్బయ్య ఏవో ప్రసాద్‌రావు సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## సోమవారిపేట చితిరాల కత్తువా పరిశీలించిన ముత్తుముల అశోక్ రెడ్డి



బేస్తవారిపేట మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన మొంథా తుఫానుకు ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ చెరువుగా అవతరించిన కంభం చెరువు నుండి భారీ ఎత్తునా అలుగు పారడంతో నీరు భారీ గా చితిరాల కత్తువాకి నీరు చేరడంతో పరిసర ప్రాంతాల్లోని పొలాలు భారీఎత్తున నీట మునిగాయి, మండల తాసిల్దార్ జితేంద్ర, ఇరిగేషన్ అధికారులు, ఎటువంటి అవాంఛనీయాలు జరగకుండా జెసిపి సహాయంతో లాకులకు అడ్డుపడిన జమ్మును తొలగిస్తూ తగు చర్యలు తీసుకున్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, గురువారం కత్తువా దగ్గర పనులు పరిశీలించి, ఇరిగేషన్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు, తగు చర్యలు తీసుకోవాలని సూచనలు తెలియజేశారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, కంభంచెరువు నిండడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వము రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని పంట నష్టపరిహారము అంచనా వేసి నష్టపోయిన రైతులకు రెండు మూడు రోజులులో పంట నష్టం అంచనా వేసి, రైతులకు తగు సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇండ్లు కూలిన వారికి నష్ట పరిహారంతోపాటు 25కిలోల బియ్యం తో పాటు సరుకులు అందిస్తున్నామని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జితేంద్ర, ఇరిగేషన్ అధికారులు, డి.ఎస్.పి, సీఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరదనీరు సముద్రంలో కలిసే మార్గంలో అక్రమ రొయ్యల చెరువులను తొలగించాలి

**జేసి గోపాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లిన సిపిఎం నేత స్వామిరెడ్డి**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రకృతి విపత్తులు నుండి కొత్తపట్నం సురక్షితంగా ఉండాలంటే ఉండాలంటే కొత్తపట్నానికి పైనుండి వచ్చే వరద నీరు పోయే మార్గాలైన దక్షిణం వైపు తేటుపురం దగ్గర, ఉత్తరం వైపు గుండమాల దగ్గర సముద్రంలో కలిసే మార్గాలను అక్రమన రొయ్యలు చెరువులు వల్ల పెద్ద ప్రమాదం కొత్త పట్నానికి పొంచి ఉన్నది. మొందా తుఫాన్‌కి అల్లూరు గ్రామం వచ్చిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకి సిపియం మండల కార్యదర్శి యస్.స్వామిరెడ్డి కొత్తపట్నం వరద ముంపు విషయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వరద నీరు వచ్చిన ఒక్క రోజులోనే సముద్రానికి వెళ్ళిపోయాయి నేడు వారం పది రోజులు పడుతుంది ఈ లోగా రైతులేసుకున్నటువంటి వరి పంటలు మొదలగు అనేక పంటలు పూర్తిగా దెబ్బతిని పోతున్నాయి ఒక దశలో వరద ముంపు గ్రామాల మీద పడి అనేకమందిని నిరాశలను చేస్తుంది ప్రధాన కారణం సముద్రంలోకి పోయే మార్గాలను ఆక్రమణ రొయ్యలు చెరువులు ఏర్పాటు చేయటం వల్ల ఈ ప్రమాదానికి గురవుతున్న అధికారులు, రాజకీయ నాయకులు, కొత్తపట్నం ప్రజానీకం అంతా ఏకమై ఈ ప్రమాదం నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది తక్షణమే సముద్రానికి వరద నీరు పోయే మార్గంలో ఉండే అక్రమ రొయ్యల చెరువులను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com



## ముందుచూపుతోనే ఒంగోలును కాపాడుకున్నాం

**మొదటి పేజీ తరువాయి** తీవ్రనష్టం వాటిల్లేదన్నారు. నగరంలోని 15 డివిజన్లలో 54 కాలనీలు ముంపునకు గురయ్యాయన్నారు. వారిని పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలించామన్నారు. ఎన్నడూలేని విధంగా నవోదయ విద్యాలయంలోకి వరద నీరు వచ్చిందన్నారు. వెంటనే అక్కడికి చేరుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామన్నారు. తుపాను బారి నుంచి ఒంగోలు సురక్షితంగా ఉండాలంటే పోతురాజు కాలువ, నల్ల కాలువను ఆధునీకరించాలని, సుమారు రూ.250 కోట్లు అవసరం ఉందని, ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గుండ్లకమ్మకు అధిక వరద నీరు రావడంతో గేట్లెత్తారని, దిగువ ఉన్న ఒంగోలు, కొత్తపట్నం గ్రామాల్లో వరద నీరు చేరిందన్నారు. భవిష్యత్తులో ఒంగోలుకు ఎలాంటి సమస్య రాకుండా ఉంటేందుకు శాశ్వత పరిష్కారం చూస్తామని, పెద్ద పెద్ద డ్రైయిన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతిరోజు ఒంగోలుకు తాగునీటి అందిస్తామని భరోసాను ఇచ్చారు. భారీ వర్షాలకు అన్నదాత తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతోనే మొంథా తుపాను నుంచి సురక్షితంగా బయటపడ్డామని వివరించారు. ఒంగోలు నగరంలో అధికార యంత్రాంగం, పారిశుద్ధ్య కార్మికులు, టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు సమన్వయంతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు చేసిన సేవలకు అభినందనలు తెలిపుతూ వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, ఏఎంసి ఛైర్మన్ వెంకట్రావు, నగర అధ్యక్షులు మదన్, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్ శ్యాండల్య, ముఖ్య నేతలు ఉన్నారు.

## అన్నదాతలకు అండగా ఉంటాం



**మొదటి పేజీ తరువాయి** అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొని, రైతులు ఎవరికీ నష్టం జరగకుండా చూడాలని కోరారు. ఎవరైనా ఈకేవైసీ చేయించుకోకపోతే అధికారులే దానిని సరిదిద్ది రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.సింగారావు, ఎంపీడీవో కే.స్వరూపరాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ ఈఈ మస్తాన్రావు, డిఈ దామోదరం, ఈఓఆర్డి సుమంత్, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ మండల



అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుదిబండ్ల ఆదిరెడ్డి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్‌ల అధ్యక్షులు అలవల రామిరెడ్డి, అల్లంనేని బ్రహ్మానందస్వామి, బత్తుల వెంకటరావు, రావుల సింగరకొండ, గడ్డం నాగేశ్వరరావు, కాటా అంజయ్య, మక్కెన ఆంజనేయులు, ఉన్నం రవి, మురకొండ సుబ్బారావు, గొట్టిపాటి కాజా స్వామి, గుడిపాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల ఆవేదన పట్టించుకోవాలి

చీరాల, మేజర్‌న్యూస్: మొంథా పెనుతుఫాన్ దాటికి పంటలు నీట మునగడంతో రైతులు సర్వం కోల్పోరని చీరాల మండల వైసీపీ రైతు నాయకుడు కావూరి రమణారెడ్డి అన్నారు. తుఫాన్ కారణంగా చీరాల మండలంలో నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన వారే లేరని చెప్పారు. మంత్రులు వచ్చినప్పటికీ తుఫాన్ వల్ల నీట మునిగిన పంట పొలాలను కనీసం పరిశీలించకుండా, మంత్రులు సముద్ర తీర వచ్చి పై పైన చూసి వెళ్లారన్నారు. కనీసం వ్యవసాయ శాఖ అధికారుల జాడే లేదన్నారు. ఈ పరిస్థితుల్లో తమను ప్రభుత్వం త్వరితగతిన ఆదుకోవాలని, ఇప్పటికైనా పంట నష్టానికి తగ్గ పరిహారం ఇవ్వాలని కోరారు. వారికి సంఘీభావం తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతులు ముచ్చు దేవేంద్ర, ఆసాది మణి, కావూరి బాలకోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.





# తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం

### గ్రామాల్లో పర్యటించిన మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తరపున తుఫాన్ బాధితులకు అండగా నిలుస్తామని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ముందుగా బింగినపల్లి పంచాయతీ పెద్దన్నపాలెం గ్రామంలో పర్యటించి గ్రామస్తులను తుఫాన్ ప్రభావితం వాడికి తెలుసుకున్నారు. అనంతరం బింగినపల్లి చెరువును పరిశీలించారు. బింగినపల్లి చెరువుకు నూతనంగా నిర్మించిన రెండవ నంబర్ తూమును పరిశీలించి, ఇరిగేషన్ అధికారులతో తూము నిర్మాణం, చెరువులోని నీటి ప్రభావితంను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరినీ పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. అన్ని విధాలా అండగా ఉంటామని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం ఊళ్ల పాలెం పంచాయితీ దేవళం పల్లిపాలెంలో పర్యటించి తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తుఫాన్ బాధితులు ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పాకల పంచాయతీ పోతయ్య గారి పట్టపాలెంలో పర్యటించి, తీవ్రమైన వర్షం దాటికి రోడ్లలో పూర్తిగా నీరు నిలిచిపోయి ఉండడాన్ని, గ్రామస్తులతో చర్చించి నూతన సిమెంట్ రోడ్ నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాకల పల్లిపాలెం సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించి తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని వారికి హామీ ఇచ్చారు. సోమరాజు పల్లి పంచాయతీ తిరుమల పట్టాభి నగర్‌లో తుఫాన్ బాధితులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధితులకు భోజనాలు వడ్డించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాత సింగరాయకొండ పంచాయితీ మల్లికార్జున్ నగర్‌లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో కలిసి తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించాల బ్రహ్మయ్య, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, తెలుగుదేశం పార్టీ బింగినపల్లి అధ్యక్షులు సన్నె బోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముళ్ళపూడి సత్యనారాయణ,నాయకులు చీమకుర్తి కృష్ణ చైతన్య, కోనపురెడ్డి సుబ్బారావు, సుదర్శ ప్రసాదు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎస్థాని బాషా, బక్క రమణారెడ్డి, ఊళ్ళ పాలెం నాయకులు బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి చైతన్య, పాకల నాయకులు రాజగోపాల్ రెడ్డి, సర్పంచ్ సైకం చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేమున్నాం.. అధైర్యపడొద్దు





**మొదటి పేజీ తరువాయి** చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. పిడుగురాళ్ల ఓడరేవు హైవేకి సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రభుత్వం దృష్టి సారించాలని నేతలు కోరారు. గర్నపూడి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక నాయకులు వినతి చేశారు. దీనిపై మంత్రులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. పిడుగురాళ్ల ఓడరేవు హైవేపై రెండు అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రులు సూచించారు. నాగుల పాలెం-



కారంచేడు హైవే వద్ద సర్వీస్ రోడ్లలో అవసరమైన చోట బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే, కె.డబ్ల్యూ.డి. యుటీ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. తాగునీరు, రవాణా పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిన చోట తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రులు తెలియజేశారు.

# కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** ప్రవహిస్తుందని తెలిపారు. ఈ వరద నీరు రాత్రికి ఇంకా పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమలులో ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని, వెళ్లిన వారు వెనక్కి రావాలని కోరారు. పెనుమూడి పుష్కర ఘాటుకు ఆనుకుని ఉన్న పల్లెపాలెంలోని ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లే మత్స్యకారులకు 50 కేజీల బియ్యం అందజేస్తారని తెలిపారు. పనిలోకి వెళ్ళని మత్స్యకారులకు 1000 నుండి



3000 వరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేస్తారని చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్ల సూచనలతో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజర్వ్ కన్జర్వేటర్ నాగేశ్వర నాయక్, పోలీస్ సిబ్బంది, ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లమడ వాగును పరిశీలించిన కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల



తుఫాను ప్రభావం నేపథ్యంలో పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు ప్రవాహ ఉధృతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం, బాపట్ల జిల్లాలో ప్రవహిస్తున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని, నల్లమడ వాగు ప్రవహిస్తున్న పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. అప్పికట్ల రెవెన్యూ డివిజనల్ పరిధిలో ప్రవహిస్తున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి ప్రస్తుత నీటి ప్రవాహం గురించి డ్రైనేజీ అధికారులను ఆయన ఆరా తీశారు. నల్లమడ వాగులో 42 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుందని, వరద ప్రవాహం నిలకడగా ఉందని డ్రైనేజీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. నల్లమడ వాగు ప్రవహించే తీర గ్రామాల వివరాలను బాపట్ల తాహసిల్దార్ మ్యాపు ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుత నీటి ప్రవాహంతో గ్రామానికి ఎటువంటి ప్రమాదం లేదని, నల్లమడ వాగు, ఇరిగేషన్ కాలువ నుండి వచ్చే వరద నీటి ప్రవాహం వలన పొలాలు నీట మునిగాయని గ్రామస్తులు కలెక్టర్‌కు వివరించారు. వరద ప్రవాహం తగ్గిన తర్వాత పంట నష్టాలను అంచనా వేసి పరిహారంకు చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల ప్రత్యేక, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివ లీల, బాపట్ల డ్రైనేజీ డి.ఈ ధనలక్ష్మి, బాపట్ల తహసిల్దార్ సలీమా, బాపట్ల ఇరిగేషన్ శాఖ అధికారులు, బాపట్ల ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి ఆధ్వర్యంలో వనభోజనాల గోడపత్రిక ఆవిష్కరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేది జరగబోవు రెడ్డి కార్తీక వనభోజనాల గోడపత్రిక, కరపత్రాలు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 9వ తేది జరగబోయే కార్తీక మాసంలో జరుగు కార్తీక వనభోజనాలకు పట్టణ రెడ్డి బంధువులు పరిసర గ్రామ ప్రాంత రెడ్డి బంధువులందరూ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీకాంత్ రెడ్డి, మోర వెంకటరెడ్డి, గుంటక వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, కర్ణ నరసింహారెడ్డి, వెన్న వెంకట రెడ్డి, తిరు మల రెడ్డి రామిరెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కందుల లక్ష్మీరెడ్డి, చదల వాడ రామి రెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## భైరవకోనలో భక్తులకు అనుమతి

### జలపాతం కిందతొట్టి వరకు సందర్శన

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం నందు అమ్మవారు స్వామివార్ల దర్శనానికి భక్తులను అనుమతిస్తున్నట్లు జలపాతం వద్ద కిందతొట్టి వరకు సందర్శన అవకాశం కల్పిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం భైరవకోన దేవస్థానం జలపాతం పరిసరాలను శానిటేషన్ చేయించారు. ఈసందర్భంగా ఇఓ మాట్లాడుతూ భైరవకోన సందర్శనకు వచ్చు భక్తులు పర్యాటకులు దేవస్థానం మరియు పోలీసువారికి సహకరించాలని ప్రమాదాలు జరగకుండా తగిన భద్రత ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం పోలీసుల నిబంధనలు పాటించాలని భక్తులకు కార్తీకమాసం సందర్భంగా అవకాశం కల్పిస్తున్నట్లు జలపాతం వద్ద కఠినమైన ఆంక్షలు విధించినట్లు భక్తులు గమనించగలరని ఇఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు మండలానికి చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ.5,51,701లు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదప్రజలకు అండగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు అదేవిధంగా ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలని ముఖ్య మంత్రి సహాయనిధి నుండి ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, బత్తుల వెంకటాద్రి, కామనబోయిన వెంకట స్వామి, కోనంగి వెంకటకొండయ్య, కె.యేసు రత్నం, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, అన్నెబొయిన తిరపతయ్య, నన్నసాని మహాలక్ష్మయ్య, పోకల రవిచంద్ర, తిరపతయ్య, పి.గురుకృష్ణ, బి.పూర్ణ, చీపి శ్రీను, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## క్లోరినేషన్ కార్యక్రమంలో సర్పంచి ముప్పాళ్ల శ్యామల

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు మంచినీటి ట్యాంకులో కలుషితమైన నీటిని బయటకు వదిలి వేసి ట్యాంకు క్లోరినేషన్ కార్యక్రమాన్ని గురువారం పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల అధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ట్యాంక్ పరిసరాల్లో పిచ్చిమొక్కలు తొలగించి ట్యాంకు లోపల బ్లీచింగ్ వేసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏ.కొత్తపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు అవసరమైన మౌళికవసతులు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషిచేస్తున్నట్లు అదేవిధంగా గ్రామంలో రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు మురుగునీరు నిల్వలు చెత్తాచెదారం లేకుండా చేసి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పంచాయతీ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, యం.వి.నారాయణరాజు, కార్యదర్శి హరి, నాయకులు యం.వి.నరసరాజు, వెంకటరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిటిడి ఈవోని కలిసిన శ్రీశైలం ఛైర్మన్ రమేష్ నాయుడు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నేడు తిరుమలలో తిరుమల తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ సింఘాల్‌ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రము ప్రసాదము అందజేయడం జరిగింది. అనంతరం దోర్నాల వద్ద భక్తులకు యాత్రికుల కోసం తిరుమల తిరుపతి ద్వారా ఒక వసతి సముదాయము డార్మెటరీ నిర్మించాలని అలాగే శ్రీశైలంలో కూడా టీటీడీ వసతి సముదాయాన్ని నిర్మించాలని వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు వెంటనే సానుకూలంగా స్పందించి చేస్తామని చెప్పడం జరిగింది. టిటిడి తరఫున టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని వెళ్లి పరిశీలించి ఎన్ని గదులు అవసరము చెప్పమని వారికి చెప్పడం జరిగింది. టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి పది రోజుల్లో శ్రీశైలం దర్శనానికి వచ్చి ఈ వసతి సముదాయాల గురించి పరిశీలించి ఈవోకి పూర్తిస్థాయిలో నివేదిక అందజేస్తానని వారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అడిగిన వెంటనే ఈవో సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా వసతి గదుల సముదాయం నిర్మిస్తామని చెప్పినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోతో పాటు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ విషయాన్ని ప్రకాశం జిల్లా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగరాల అశోక్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.



## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

తర్లపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మెట్టవరిని కెవికె శాస్త్రవేత్త రమేష్ పరిశీలించారు.ప్రస్తుతంమెట్టవరిలో ఉల్లికోడు సమస్యగా ఉన్నట్లుగా తెలిపారు. మంగళకుంట గ్రామములో అధిక వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ పంటను రైతులతో కలిసి పరిశీలించారు. జగన్నాథపురం గ్రామంలో కంది, మినుము పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ మార్కాపురం బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి పి.జోష్నాదేవి, ఎఇఓ దేవేంద్ర గౌడ్, విఎఎలు గణేశ్, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.



## జెసి ఆదేశాలతో నీరు తొలగింపు

టంగుటూరు, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు టంగుటూరు అంబేద్కర్ నగర్‌లోని ఎస్సీ కాలనీలో రోడ్లమీద చేరిన నీరు ఇండ్లలోకి రావడంతో బాధితు కుటుంబాలు నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో వైకాపా యువ నాయకులు దుగ్గిరాల పేర్రాజు స్పందించి పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేయడంతో పంచాయతీ కార్యదర్శి ఫోన్ ఎత్తి సమాధానం చెప్పకపోవడంతో చేసేది ఏమి లేక జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫోన్ ద్వారా పేర్రాజు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జాయింట్ కలెక్టర్ వెంటనే మండల ప్రత్యేక అధికారిని, మండల స్థాయి అధికారులకు విషయం చెప్పడంతో అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిపిఓ యం.వెంకటేశ్వరరావు, మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేనకుమారి, పంచాయతీ కార్యదర్శి హరిబాబు నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కిన కోటేశ్వరరావు, దుగ్గిరాల పేర్రాజు, అంబేద్కర్ నగర్ బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



చీరాల, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా జరిగిన నష్టాలను పరిశీలించడానికి శాస్త్రవేత్తల బృందం గురువారం చీరాల మండలంలోని తోటవారిపాలెం మరియు మైనవారిపాలెం గ్రామాలలో పర్యటించారు. లాం ఫామ్ గుంటూరులో ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేయుచున్న డాక్టర్ శబి కృష్ణవేణి మాట్లాడుతూ అధిక వర్షాలు కారణంగా పొలంలో నిలచిన నిలిచిన నీటిని బయటకు పంపి ఎకరాకు 20 కేజీల యూరియా మరియు 10 కేజీల పొటాషియంను వేసుకోవాలని సూచించారు. వరి పొలం ఆరిన తర్వాత ఎకరా పొలానికి 300 గ్రాముల కార్బన్డిజం లేదా 200 గ్రాముల ప్రాపికోనజోల్‌ను పిచికారి చేయవలసిందిగా సూచించారు. వేరుశనగ 60 రోజుల నుంచి 80 రోజుల దశ వరకు ఉన్నది. ప్రస్తుత సమయంలో పొలాల్లో ఉన్న నీటిని తీసివేసి ఎకరాకు 400 గ్రాముల శాఫ్‌ను చేయవలసినదిగా డాక్టర్ డి.సంపత్ కుమార్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.కామాక్షి, డాక్టర్ డి.సందీప్ రాజు, చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు టి.రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి నిర్మలాదేవి, విఏఏలు నీలిమ, జ్యోతి పాల్గొన్నారు.

## వెల్లటూరు కాలువలో పడి ఓ వ్యక్తి మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి కాలువ లో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామంలో చోటుచేసుకుంది.గురువారం ఎస్ఐఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం వెల్లటూరుకు చెందిన కొలుసు వెంకటేశ్వరరావు (39)మూడు తూముల పంట కాలువ వద్దకు బహిర్భూమికి వెళ్ళి ఫిట్స్ రావటం వలన ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడన్నారు.మృతుడు తల్లి కొలుసు వెంకటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివయ్య తెలిపారు.



## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ముందస్తు చర్యలు, క్షేత్రస్థాయిలో కూటమి శ్రేణులు, అధికార యంత్రాంగం సత్వర చర్యలతో భారీ ఆస్తి ప్రాణనష్టం తగ్గాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం పురపాలక కార్యాలయంలో ఆయన అధికారులతో




సమీక్ష నిర్వహించారు. తుపాను హెచ్చరికలు వెలువడిన వెంటనే సర్కారు దృష్టి సారించి ప్రజల భద్రత లక్ష్యంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిందని పేర్కొన్నారు. ప్రత్యేక సిబ్బందిని నియమించి రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారని, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని చెప్పారు. రైతుల చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని చెప్పారు. హెక్టారుకు రూ.25 వేలు చెల్లించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. పునరావాస కేంద్రాలలో మూడు రోజులు ఉన్నవారికి ఆర్థిక సహాయంతో పాటు, నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతని మురళీధరరావు, ఆర్డీవో రామలక్ష్మి, డి.ఎస్.పి శ్రీనివాసరావు కమిషనర్ సాంబశివరావు, తహశీల్దార్ మొర్ల శ్రీనివాసరావు, చెరుకుపల్లి నగరం నిజాంపట్నం రేపల్లె మండలంలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబి వలలో బాపట్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి

◆ రూ.1.25లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

సూర్య ప్రతినిధి బాపట్ల



ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా బాపట్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి వివి రమణారావు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసిబి అడిషనల్ ఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ బాపట్ల మండలంలో ఆదర్శ నగర్ వద్ద నిర్మించిన నగరవణంలో పార్కు, చెరువులు క్యాంటీన్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ వీర్లంకయ్యకు బిల్లులు చెల్లింపు విషయములో ఫారెస్ట్ రేంజ్ అధికారి రమణారావు రూ. 1.25లక్షలు లంచం డిమాండ్ చేశారని చెప్పారు. దింతో బాధితుడైన కాంట్రాక్టర్ వీర్లంకయ్య ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇక ఏసీబీ అధికారులు నిర్వహించిన రెక్కీలో బాధితుడు నుంచి లంచం తీసుకుంటూ అధికారి రమణారావు రెడ్ హ్యాండెడ్ గా దొరికారు అని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారి తెలిపారు. కాంట్రాక్టర్ వీర్లంకయ్య మాట్లాడుతూ నగరవణంలో రూ. 2కోట్లు పనులు చేపట్టడం జరిగిందని.. అయితే మొదట్లో కోటి 40 లక్ష రూపాయలు బిల్లులు ప్రభుత్వ నుంచి వచ్చాయాన్నారు. ఇక రావలసిన రూ. 1.25 లక్షలకు సంబంధించి అధికారి రమణారావు బిల్లులు పాస్ చేయకుండా లంచం డిమాండ్ చేస్తున్నడంతోనే ఏసీబీ ని ఆశ్రయించి న్యాయం చేయాలని కోరానని బాధితుడు మీడియా ముందు వాపోయారు.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- పునరావాస కేంద్రాల్లో ప్రజలకు రేషన్ సరుకులు
- చెరువుకొమ్ముపాలెంలో నిత్యావసరాలు పంపిణీ చేసిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తుఫాను ప్రభావ పరిస్థితి నుంచి బాధితులు పూర్తిగా కోలుకొని సాధారణ జీవితాన్ని కొనసాగించేలా అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ఒంగోలు మండలం చెరువు కొమ్ము పాలెంలో ముంపునకు గురై పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం గురు వారం డీఎస్ఓ పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. మంత్రి తో పాటు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, పౌరసరఫరాల శాఖ ఎండి ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫానుకు ముందు నుంచే భారీ వర్షాలు కురిసాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోం మంత్రి వి.అనిత, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు నిరంతరం పరిస్థితిని సమీక్షించడంతో జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమై సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టడం వలన తుఫాను సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ తుఫాను ముప్పు తొలగడంతో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫల సంస్థ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, తాసిల్దార్ మధు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్‌కు నష్టపోయిన ప్రజలను, అన్నదాతలను ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకుంటుందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ భరోసాను ఇచ్చారు. గురువారం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ఒంగోలు నుండి కొత్తపట్నం వచ్చే మార్గం జలమయం కావడంతో దానిని పరిశీలించేందుకై చింతల గ్రామంలోని టిక్కో ఇళ్ల వద్ద అధికంగా ప్రవహిస్తున్న నీళ్లను పరిశీలించారు. బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి దిగువున అధికంగా ప్రవహిస్తున్న నీళ్లను దిగువకు పంపించేందుకై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నీటి ప్రవాహం చేత గ్రామంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. గంగమ్మ గుడి వద్ద ఉన్న ఎస్టీ కాలనీలోకి అధికంగా నీళ్లు రావడంతో ఎమ్మెల్యే కారును అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడుతూ మీ సమస్యను పరిష్కారం చేస్తానని, నీరు తగ్గే వరకు హైస్కూల్లో ఉండాలని మీకు ఆహార సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఒక్క కుటుంబానికి 30 కేజీలు బియ్యం, 5000 రూపాయలు నగదు ఇస్తామన్నారు. అందరు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఒడా చైర్మన్ షేక్ రియాజ్, డిఆర్‌డి పిడి మండల స్పెషల్ ఆఫీసర్ టి. నారాయణ, తాసిల్దార్ కే. శాంతి, ఎంపీడీవో శ్రీకృష్ణ, విద్యుత్ ఏఈ, ఆర్ అండ్ బిఎస్ఈ, ఈఓఆర్ డి. మూర్తి, పంచాయతీ కార్యదర్శి సంపత్, ఆర్డబ్ల్యూఎస్ వంశీకృష్ణ, మండల శాఖలో అధికారులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ఆదుకుంటాం: మంత్రి స్వామి





టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గురువారం అనంతవరం, ఆలకూరపాడు గ్రామాలలోని పునరావాస కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని అనంతరం గ్రామంలో ఎస్టీ కాలనీ వరదకు మునిగిపోవడంతో నిరాశ్ర లైన యానాది కుటుంబాలను మంత్రి డాక్టర్ స్వామి పరిశీలించి యానాది సామాజికవర్గ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేని వారికి త్వరలో అవి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎక్కడైనా ఇల్లు పడిపోతే వారికి ప్రభుత్వ ప్రకారం గా రావలసిన ఎక్స్ గ్రేషియా అందిస్తాం అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం బియ్యము, కందిపప్పు, కూరగాయలు, నగదు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మల్లవరపాడు గ్రామాన్ని సందర్శించి వరద నీటి ఉధృతికి కోతకు గురైన మల్లవర పాడు, కారుమంచి రోడ్డును మంత్రి డాక్టర్ స్వామి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం.వెంకటేశ్వర రావు, మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేనకుమారి, సింగరాయకొండ సిఐ సిహెచ్.హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, అనంతవరం ఉపసర్పంచ్ కసుకుర్తి భాస్కరరావు, ఆలకూరపాడు, మల్లవరపాడు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్‌తో సత్సంబంధాలు

సూర్య ప్రతినిధి బాపట్ల

ప్రజలు, పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించడమే ముఖ్య ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే స్మార కోత్సవాలలో భాగంగా అక్టోబర్ 30 గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్‌ను ఆయన ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21న నిర్వహించిన స్మృతి పరేడ్, పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం, వారిని గౌరవించి సన్మానించడం, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ వంటి పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లలకు, పోలీస్ సిబ్బందికి కూడా వ్యాసరచన, డిబేట్ పోటీలు, మారథాన్, వాక్‌థాన్ నిర్వహించడం జరిగిందన్నారు. అక్టోబర్ 31న శుక్రవారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, అమరవీరుల కుటుంబాలను, ప్రజలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్‌బి సిఐ జి.నారాయణ, ఎస్సీ ఎస్టీ సెల్ సిఐ అహ్మద్‌జానీ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ కె.శ్రీనివాసరావు, ఇంకొల్లు సిఐ రమణయ్య, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, అధికారులు పాల్గొన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్ లో గురువారం కనిగిరి నియోజకవర్గానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన రూ.30,68,368లు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకుండా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ మాసంలో 156 మంది లబ్ధిదారులకు 86,61,368 రూపాయలు చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అర్హత లేని ప్రయివేటు వైద్యశాలలో ఒక మహిళ చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ దరకాస్తు చేసుకోగా రిజక్ట్ చేయగా యువనేత మంత్రి నారా లోకేష్ సహకారంతో 63 వేలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, సీఎస్‌పురం, పామూరు మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, బొల్లా నరసింహారావు తదితరులు ఉన్నారు.



## నల్లమడ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది: కోన

బాపట్ల, మేజర్‌న్యూస్: జమ్ములపాలెం జిల్లెలమూడి గ్రామాల పరిధిలో పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని గురువారం స్వయంగా పరిశీలించిన వైయస్సార్సీపి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి. సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వారికి తగు సూచనలు చేశారు. రైతులు జాగ్రత్తగా ఉండాలని, వాగు పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పనులు చేయకూడదని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు వైయస్సార్ సిపి పార్టీ రూరల్ నాయకులు పాల్గొన్నారు.



## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలో ని రోశయ్య కాలనీ లో గురువారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య తనయుడు నియోజకవర్గ టీడీపీ అధికారప్ర తినిధి మహేంద్ర నాథ్ పర్యటించారు. తుఫాన్ ప్రభావిత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. తుఫాన్ ప్రభావంతో చీరాల లో పంటలు పూర్తి గా దెబ్బతిన్నా యని, చేనేత మగ్గాలలో నీరు చేరి నేతన్నలు తీవ్ర ఇబ్బందు లకు గురి అయ్యారని కూటమి ప్రభుత్వం అండగా ఉంటు ందని ఇప్పటికే జలమయం అయినా లోతట్టు ప్రాంతాల్లో నీటిని అధికారులు తరలించారని చీరాల నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శ్రేయోభిలాషులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు - కామేపల్లి రోడ్డు జలదిగ్బంధం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు అడ్డరోడ్డు నుంచి కామేపల్లి పోవు రహదారి రోడ్డు జలదిగ్బంధమైంది. గత మూడు రోజుల నుంచి తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు చెరువులు తెగి కట్టలు తెగిపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైకి పావుకుంటూ ఉప్పొంగిపో యాయి. దీంతో రోడ్డు మీద ఈ నీళ్లు నిలిచిపోయాయి నిత్యం ఈ రహదారి నుంచి వాహనాలు తిరుగుతూ ఉండేవి ఈ జలదిబ్బంధంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామేపల్లి నుంచి టంగుటూరు పోవుటకు మార్గం లేకుండా పోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి చోటుచేసుకుంది అయితే ఈ నీరు ప్రవాహం రోడ్డుమీదికి పాగుతూనే ఉన్నాయి. దీంతో అధికారులు యంత్రాంగం పోలీస్ యంత్రాంగం కలిసి అడ్డరోడ్డు వద్ద ఎటువంటి వాహనాలు పోనీకుండా అడ్డంగా పోలీస్ హెచ్చరిక బోర్డులను నిలిపివేశారు. ఈ వర్షపు నీరు పంట పొలాల్లోకి చేరిపోవటంతో పంట పొలాలు వర్షపు నీటిలో మునిగిపోయాయి. ఇంకా నీరు వస్తానే ఉండటంతో వాటికి ఆయకట్టు వేసే మార్గంపై అధికారులు యంత్రాంగం ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే నిత్యం విధులకు వెళ్లాల్సిన అధికారులు అధికారులు ఈ మార్గాన పోయే రహదారి జలదిగ్బంధం కావడంతో తమ విధులకు ఆటంకం కలిగిందన్నారు.



## పంట నష్ట నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: పంట నష్ట నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎబ్రాయిము తెలిపారు. అద్దం కిమండలంలోని కలవకూరు, శంఖవరప్పాడు, ధర్మవరం గ్రామాలలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పొలాలను మండల వ్యవసాయాధికారి కొర్ర పాటి వెంకటకృష్ణతో కలిసి గురువారం పరిశీలించారు ఇంకా పొలాలలో నీరు నిల్వ ఉన్నదని దానిని వెంటనే తీసివేయాలని రైతులకు సూచించారు. మొక్క జొన్న కోత దశలో ఉన్నందున నీరు వెంటనే వెల్లగొట్టాలని సూచించారు. వరి కి 30 కేజీల యూరియా 20 కేజీల పొటాష్ వేసుకోవాల ని సూచించారు. మినుము పంట నష్టపోయిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులుతో పంట నష్ట నమోదు చేసుకోవాలని, గ్రామ వ్యవసాయ సహాయకులు నష్టపోయిన రైతులు జాబితా రేపటి కల్లా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణం లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను గురువారం కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కెఎస్ఎం ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీకి దూరంగా నివాసం ఉన్న తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని వేగంగా అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిత్యావసరాలు పంపిణీ చేసిన మున్సి పాలిటీ చైర్మన్‌కు స్థానికులు ధన్యవా దములు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యా యవాది షేక్ సుమైర్, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మదర్ సేవాసమితి అధ్యక్షులు ఎస్.ఎన్.రసూల్, జీవన్ అండ్ జేడీకే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి పసుపులేటి అరుణోధర్, మదర్ సేవా సమితి సభ్యులు ఎల్.ఐ.సి. నారాయణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: చింతలపూడి

అద్దంకి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. అద్దంకి మండలంలోని కొటికలపూడి, కుంకుపాడు గ్రామాలలో తుఫాన్ కారణంగా నీట మునిగి పాడైన మొక్కజొన్న, మిరప పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. నష్ట పోయిన రైతులతో మాట్లాడారు. మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట జ్యోతి హనుమంతరావు, ఈదా శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## కుదేలైన రైతన్నలను ఆదుకోండి: టిడిపి నేతలు

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపూరుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని మొంథా తుఫానుకు చేనేత మగ్గం గుంటలోకి నీరు చేరి పొడుగు మరియు మగ్గం సామాన్లు పూర్తిగా తడిసి చెడిపోవడం జరిగిందని వెంటనే ప్రభుత్వం చేనేతలను ఆదుకోవాలని పలువురు టీడీపీ నేతలు తహసీల్దార్ గోపీక్రిష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం పని చేసుకో వడానికి కూడా వీలు లేకుండా పూర్తిగా పాడైపోవడం జరిగిందని. పొడుగులు సాగులు పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు సాగులు చాలా వరకు పడిపోవడం దెబ్బతినడం జరిగిందన్నారు. ఆసు మిషన్ లోకి నీరు చేరడం వలన అవి కూడా పాడైపోవడం జరిగిందని చేనేత అనుబంధ వృత్తుల వారికి గడిచిన 10రోజుల నుంచి ఉపా ధి లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడం జరిగిందని చెప్పా రు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ జడ్పిటిసి గుద్దంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు, అవ్వరు సాంబయ్య, విన్నకోట జగదీష్, ఆకురాతి ఏడుకొండలు, అవ్వరు తారక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే ముత్తుముల విస్తృత పర్యటన



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలో జంపలేరు వాగు ముంపు ప్రాంతాలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పరిశీలించారు. అర్ధవీడు మండలంలో ఎమ్మెల్యే ముత్తుము ల అశోక్ రెడ్డి విస్తృత పర్యటన చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో జంపలేరు ముంపు ప్రాంతాలను పరిశీలించారు.. జంపలేరు ఉధృతికి బొల్లుపల్లె, చిన్నకందు కూరు గ్రామాల సమీపంలో రోడ్డు తెగిపోవ టంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు తెగిపోయిన రోడ్లను పరిశీలి ంచి వరద ఉధృతి తగ్గిన వెంటనే రోడ్డు మరమ్మ త్తులు నిర్వహించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. బొల్లుపల్లె అచ్చంపేట గ్రామాల రహదారి తెగిపోవటంతో రాకపోకలు రద్దు అయ్యాయి. ఎమ్మెల్యే జంపలేరు వరదను సైతం లెక్క చేయకుండా వరద నీటిని దాటు కొని గ్రామ ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అక్కడే ఉండి తాత్కాలిక మరమ్మత్తుల ను పర్యవేక్షించారు. అదే విధంగా మండలం లోని ముంపు ప్రాంతాలను పరిశీలించి అక్కడ మరమ్మత్తులకు ఆదేశాలిచ్చారు. ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని, తెగిపోయిన రోడ్లకు మరమ్మత్తులు నిర్వహించి రాకపోకలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి వెంకట శివరామిరెడ్డి, ఎంపీడీఓ ఖాసీం, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వర రావు, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, అధికార యంత్రాంగం, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న చాతుర్మాస్య వ్రత దీక్ష సమాప్తం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యా శ్రమంలో నవంబర్ ఒకటవ తేదీన చాతుర్మాస్య వ్రత దీక్ష సమాప్తం అవుతుందని సాధనమండలి అధ్యక్షురాలు బూర్లే అరుణకుమారి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్రత దీక్షల సందర్భంగా 254వ గీత జ్ఞాన కర్పూర యజ్ఞం జరుగుతుందన్నారు. గీతా కర్పూర యజ్ఞంలో మానేపల్లి జగదీష్ కరుణ.. గాయత్రి, పాలకుర్తి మనోహర్.. మాధవి, కొత్తమాసు పూర్ణచంద్ర శేఖర్..సావిత్రి దంపతులు పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు దీపోత్సవం, అనంతరం సమారాధన కార్యక్రమం ఉంటుందని అరుణకుమారి తెలిపారు.



## బాలయంగనపల్లిలో పాడైన బ్రిడ్జి తనిఖీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామపంచాయతీలో ఉన్న బాల యంగనపల్లి గ్రామంలో నిన్న తుఫాను బారినపడి బ్రిడ్జి కుప్పకూలిపోవడంతో సమాచారం అందుకుని హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకొని అన్ని పరిశీలించి గురువారం ఉదయాన్నే మరమ్మత్తులు చేపట్టమని అధికారులను ఆ బ్రిడ్జి కాడికి పంపించి బాగు చేపించినందుకు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు అని గ్రామస్తులందరూ తెలియజేసుకున్నారు. ఈ బ్రిడ్జి పాతది అయినందువల్ల అనేకమార్లు ఇలానే జరగటం జరిగింది. ఇకనైనా నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేసి మా గ్రామానికి రోడ్డును నిర్మించాలని ఆ గ్రామస్తులు పత్రిక ముఖంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి విన్నవించుకుంటున్నామని వారన్నారు. అలానే తుఫాను బారిన పడ్డ పంట నష్టం కూడా రైతులకు ఇప్పించాలని వారు విన్నవించుకున్నారు.

## సీతా పట్టాభి రామస్వామి ఆలయ గోపుర కలశ ప్రతిష్ఠ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక రాణిపేటలోని శ్రీ సీతా పట్టాభి రామస్వామి దేవస్థానంలో గురువారం శ్రీ మహాగణపతి, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట, ఆలయ గోపుర కలశ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ దామకట్ల సుబ్బరాయ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి హోమం, పౌష్టిక హోమం, పూర్ణాహుతి, కుంభాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.



## పోలీస్ అమరవీరుల ఓపెన్ హౌస్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని చందోలుపోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని స్కూల్ పిల్లలతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్నిచందోలు ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ గురువారం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా చందోలు పోలిస్ స్టేషన్ లో ఉన్న రికార్డులు స్టేషన్ సిబ్బంది పనితీరు పై విద్యార్థులను కమ్యూనికేషన్ సెట్ లో మాట్లాడించారు. విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలో వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం లో ట్రైనీ ఎస్ ఐ రాజ్యలక్ష్మి స్టేషన్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్షపునీటిలోనే గృహాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మంతా తుఫాన్ వలన కర్లపాలెం మండల పరిధిలో పలు గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలలో నీళ్లు నిలిచాయి. గృహాలు, వాటర్ పైపులు నీట మునిగాయి. కర్లపాలెం లో ఎం వి రాజుపాలెం, బీసీ హాస్టల్ వెనుక, దండు బాట మొదలగు ప్రాంతాల్లో ఇల్లు మధ్యలోనికి నీరు వచ్చి గృహాలకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ నీటిని తొలగించాలని, పరిసర ప్రాంతాల్లో బ్లీసింగ్ చల్లించి అంటు వ్యాధులు రాకుండా చూడాలని కోరుతున్నారు.





# పోస్ట్ సైక్లోన్ ఆక్టివిటీలో సూపర్ శానిటేషన్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో పోస్ట్ సైక్లోన్ ఆక్టివిటీలో భాగంగా సూపర్ శానిటేషన్, క్లోరినేషన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎస్.సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో మాస్ డ్రైవ్ గా చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ సత్యం మాట్లాడుతూ పోస్ట్ సైక్లోన్ ఆక్టివిటీలో భాగంగా తుఫాను కారణంగా ఆయా గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం బాగా లేక మురుగునీరు నిల్వ ఉండటం, రోడ్లపై నీరు సైడ్ కాలవల్లేకి వెళ్లకుండా స్టాగ్నెంట్ అయి ఉండటం, బోర్లలో నీరు మారిపోయి ఉండటం, పడిపోయిన, డ్యామేజ్ కి గురైన ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు నివాస గృహాల వివరాలను సేకరించి, పై అధికారులకు పంపించాల్సిన సమాచారాన్ని పంపించి యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను, పారిశుధ్య ఏర్పాట్లను, క్లోరినేషన్ ఏర్పాట్లను చేపట్టాల్సిందిగా సిబ్బందికి సూచించి, వాటిని పరిశీలించడానికి గ్రామపంచాయతీలలో కలియ తిరగడం జరిగింది. ప్రధానంగా ఓహెచ్ఎస్ఆర్‌లలో నీటిని ఎక్కించి అందులో క్లోరినేషన్ స్వయంగా అక్కడే ఉండి చేయించడం, అలాగే సైడ్ కాలువలు, రోడ్లపై మురుగునీరు ఉన్న ప్రదేశాలలో వాటిని తొలగించడానికి చర్యలు తీసుకుంటూ, అక్కడ బ్లీచింగ్ చల్లించి, సూపర్ శానిటేషన్ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించడం జరిగింది. అలాగే తుఫాను కారణంగా దెబ్బతిన్న మోటర్లు, దెబ్బతిన్న ప్రభుత్వ భవనాలకు ఏర్పాట్లను చక్కబెట్టడం కోసం వాటికి సరైన ఎస్టిమేషన్లు రెడీ చేయడానికి స్థానిక ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ ఏఈ ఈరయ్య లతో కలిసి సంఘటన ప్రాంతాలను స్వయంగా వెళ్లి పరిశీలించి, వివరాలను సేకరించి పై అధికారులకు తెలియజేయడం జరిగింది. ఇంకా పంట నష్టం, దెబ్బతిన్న చెరువులు, రోడ్లు, కాలువలు వివరాలను ఆయా శాఖల ద్వారా సేకరించి పై అధికారులకు ప్రోఫార్మాలు వివరాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాసులు, ఈరయ్య, ఎం ఆర్ సి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## సజ్జ కంకులను పరిశీలించిన దద్దాల




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ తోన్యూస్ తుఫాన్‌తో దెబ్బతిన్న సజ్జ పంటను గురువారం లికనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పరిశీలించారు. వెలిగండ్ల మండలం రాళ్లపల్లి పంచాయతీ పూలి కుంట్ల గ్రామంలో కల్లాల్లో ఉన్న కోతకోసిన సజ్జ పంట వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నట్లు రైతులు దిబ్బమడుగు చిన్నగుంటయ్య, దిబ్బమ డుగు పెద్దగుంటయ్య, అంగిరేకుల బాలయ్య, నప్పర్ల చిన్న అంకయ్య గార్లు ఇంచార్జి దద్దాల నారా యణ యాదవ్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 100 క్వింటాళ్లకు పైగా సజ్జ బూజు పట్టి, మొలకెత్తి పనికిరాకుండా పోయి నట్లు రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడు తూ మోంథా తుఫాను వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం,కాకర్ల వెంకటేశ్వర్లు, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సర్పంచ్ గోన జేమ్స్, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,సైకం వెంకటేశ్వర్ రెడ్డి, కటుకూరి చిన్న పేరయ్య, దిబ్బమడుగు చిన్నగుంటయ్య,కొనతం లింగారెడ్డి ,ముక్కు వేణుగోపాల్ రెడ్డి,తాతపూడి నాని, రాయళ్ళ బ్రహ్మం, డోకుపర్తి సిద్ధు, కటికల అశోక్, కేసరి వెంకటరెడ్డి, అంగిరేకుల బాల య్య,కాకర్ల నాగయ్య,మర్రి వెంకటనారా యణ, రాయల అంజి, శెట్టి శ్రీను,శెట్టి నాయుడు, మితికాల చిన్న బ్రహ్మయ్య,, ఈర్ల తిరుపతయ్య, అంగిరేకుల బాలయ్య, కొణతం కేశవ రెడ్డి, మేడి బోయిన గురుకృష్ణ, మీతికల గురు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాడిశెట్టి పోలేరమ్మ కొలుపులు



కర్లపాలెం, మేజర్ న్యూస్.గత 25 సంవత్సరాలుగా తాడిశెట్టి పోలేరమ్మ కొలుపుల వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు గ్రామ పెద్ద,మండల పరిషత్ ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు అన్నారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీ లోని నక్కలవారిపాలెం గ్రామ దేవత తాడిశెట్టి పోలేరమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పొంగల్లు పొంగించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.భక్తులకు అన్న ప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి ,మండల అధ్యక్షులు ఏడుకొండలు, పందరబోయిన శ్రీనివాసరావు, సుధాకర్, నక్కల చిన్న ఊర్లయ్య ,మిద్దిబోయిన పేద గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గనులలో భద్రతా ప్రమాణాలు పాటించాలి: వేణుగోపాలాచారి

చీమకుర్తి, మేజరన్యూస్: గనులలో భద్రతా ప్రమాణాలు పాటించటంతో పాటు, ఉత్పత్తి పెంచి ఉద్యోగ అవకాశాలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంఎస్ (డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ) వేణుగోపాలాచారి పేర్కొన్నారు. గురువారం ఆయన డిడిఎంఎస్ జ్ఞానేశ్వర్‌తో కలిసి స్థానిక ఐఎం.జి.సి, నిర్మల్ గ్రానైట్ గనులను పరిశీలించారు. అక్కడ అందుతున్న భద్రత ప్రమాణాలను, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం స్థానిక రామతీర్థం లోని వీటీసీ సెంటర్లో ఏర్పాటుచేసిన గ్రానైట్ యజమానులు, ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడారు. గనులలో హైవాల్స్ లేకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని, కార్మికులకు ఉద్యోగులకు నిరంతరం శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. నవంబర్ నెలలో భద్రత వారోత్సవాల నిర్వహణకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్, ఉపాధ్యక్షులు శిద్దా భరత్, కార్యదర్శి ఆర్పి రవి, జాయింట్ సెక్రెటరీ సి నవీన్ కుమార్ రెడ్డి, వీటిసి అధ్యక్ష కార్యదర్శులు ఆర్ లక్ష్మీనారాయణ, సుభాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, బల్లికురవ గురిజేపల్లి ప్రతినిధులు సురేష్ ప్రసాద్, రామ్మోహన్రావు, పాల్గొన్నారు.



## ఆనంద ఆశ్రమంలో కోటి సోమవారం ప్రత్యేక పూజలు



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో కోటి సోమవారం ప్రత్యేక పూజలు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి పర్యవేక్షణలో ఉదయం 5 గంటల నుండి ఆశ్రమంలో వేంచేసియున్న అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వరునికి విఘ్నేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర అయ్యప్ప స్వామి వార్లకు నమక చమకాలతో పంచామృత అభిషేకాలు చేసి శివకేశవుల అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చనలు పూజలు చేసి అందంగా అలంకరించారు. తదనంతరం ఆశ్రమ అర్చకులు మణిబాబు శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో శ్రవణ నక్షత్రం వచ్చిన రోజును కోటి సోమవారంగా జరుపుకోవడం జరుగుతుందని శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో కోటి సోమవారం ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రంగా భావిస్తారని శివకేశవులకు ప్రీతికరమైన కోటి సోమవారం రోజున హరిహరాదులను ఉదయం నుండి ఉపవాసంతో ఎవరైతే శివకేశవులను పూజిస్తారో వారికి కోటి రెట్ల ఫలితాన్ని పొందుతారని ధర్మపరమైన మనోవాంఛపల సిద్ధిస్తుందన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.

## క్విస్ ఉపాధ్యాయురాలికి ఉత్తమ అధ్యాపిక అవార్డు

### పరిశోధన విభాగంలో సేవలకు గుర్తింపు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు క్విస్ ఇంజినీరింగ్ కళాశాల డీపీఆర్ ఎస్ విభాగంలో ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రన్యూర్ షిప్ హెడ్ డాక్టర్ ధరణి ఉత్తమ అధ్యాపిక అవార్డును అందుకున్నారు. పరిశోధన విభాగంలో ఆమె అందించిన ప్రత్యేక సేవలకు గాను ఆమెకు ఈ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని బ్రెయిన్ ఓ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈఅవార్డును డాక్టర్ ధరణికి అందజేశారు. దేశవ్యాప్తంగా పరిశోధన రంగానికి చెందిన 3000 మందిలో క్విస్ కళాశాలకు చెందిన ధరణికి ఈ అవార్డు అందజేశారు. విద్యార్థులకు పరిశోధనలపై అవగాహన ఉండటం ఎంతో ముఖ్యమని, వారితో పరిశోధనలు చేయించినందుకు తమ కళాశాల ఉపాధ్యాయురాలికి అవార్డు రావడం ఆనందంగా ఉందని విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ పాల్గొన్నారు.

## సజ్జ పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి రవికుమార్



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్ మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు పంచాయతీలోని రామాయపల్లి గ్రామంలో మండలంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ క్షేత్ర సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయపల్లి రెవెన్యూ గ్రామంలో కోత దశలో ఉన్న సజ్జపంట నష్టపోయినట్లు తెలిపారు. అలాగే రబీ పంట కింద వివిధ గ్రామాలలో సాగులో ఉన్న మినుము, బొబ్బర్లు, పొగాకు పంటలు అధిక వర్షాలకు ప్రభావితమైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకి పంపించాలి అని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా ప్రాథమిక పంట నష్ట అంచనా వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు రైతులకు తెలియజేశారు. ఈ క్షేత్ర పరిశీలనలో ఏఈఓ గోపికృష్ణ, రైతు సేవకేంద్ర సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రవి రాజశేఖర్, ఖదీర్ అహ్మద్ పాల్గొన్నారు.







# తుఫానుకు కొట్టుకుపోయిన మార్గం

**నాంచాపురం నుండి ప్రతిజ్ఞాపూర్ వరకు బురద సముద్రం**

**రహదారి పునరుద్ధరణ వెంటనే చేపట్టాలని గొట్టిపాటి లక్ష్మికి ఆవుల మంద ప్రజలు విజ్ఞప్తి**

సూర్య ప్రతినిధి, ఒంగోలు: తుఫానుతో కురిసిన భారీ వర్షాలు రహదారులను తిన్నగా కాల్చేశాయి. కురిచేడు మండలంలోని ఆవులమంద పంచాయతీ పరిధిలోని నాంచాపురం గ్రామం నుండి ప్రతిజ్ఞాపూర్ కాలనీ వరకు, ముష్ట గంగవరం దాకా సాగిన ప్రధాన రహదారి తుఫాను ముంతకు కొట్టుకుపోయింది. గట్లు బీటలు వేసి మట్టితో ఊడిపోయి బురదమయ్యిన ఈ మార్గం వల్ల గ్రామ ప్రజల జీవనదోరులు తెగిపోయాయి. రాత్రింబగళ్లు కురిసిన వానతో పాదచారులకైనా వెళ్లడం కష్టంగా మారింది. పాఠశాల విద్యార్థుల బస్సులు నిలిచిపోయి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా గ్రామంలోకి చేరుకోలేని దుస్థితి నెలకొంది. దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, కూటమినేతలు సకాలంలో చర్యలు తీసుకోకపోతే ఇక్కడ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ రహదారి పునాది పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని ఇప్పుడు గట్టి నిర్మాణంతోనే పునరుద్ధరించవచ్చని అన్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం తడిసి పోవడం, రవాణా నిలిచిపోవడం, విద్యార్థుల చదువు అంతరాయం కలిగింది. ఆలస్యం లేకుండా అధికారులు ప్రాంతాన్ని సందర్శించి పునరుద్ధరణ పనులు ప్రారంభించారని గ్రామాల ప్రజల కోరుతున్నారు.





# వరద బాధితులకు అండగా నిడమానూరి సూర్య కల్యాణ్‌చక్రవర్తి

**డాక్టర్ ఎన్ఎస్ కేసి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయం**

**వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటన**

**ఆహారం, పాలు, మంచినీరు అందజేత**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ఒంగోలు నగరంలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వివిధ ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. చాలా కాలనీల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో వెంకటేశ్వరకాలనీ, జయ ప్రకాష్ కాలనీ, నేతాజీ కాలనీ చైతన్య కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. ఆ కాలనీలో పర్యటించిన బీజేపీ నాయకులు ప్రజలకు కావాల్సిన నిత్యావసరాలను పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర సెల్స్ కో - కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆయా కాలనీల్లో పర్యటించి వరద బాధితులతో మాట్లాడి వారికి కావాల్సినవి అడిగి తెలుసుకున్నారు. మోకాలు లోతు వరద నీటిలోనే ప్రతి ఇంటికి వెళ్లి, అందరినీ పరామర్శించారు. అనంతరం డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలప్యాకెట్లు, మంచినీరు, ఆహారాన్ని అందించారు. చంటి పిల్లలతో ఇబ్బంది పడుతున్న వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావుతో కలిసి ఇంటింటికి వెళ్లి వాళ్ల అవసరాలను తెలుసుకుని సాయం చేశారు. క్విస్ కళాశాల విద్యార్థులు సైతం ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు కల్యాణ్ చక్రవర్తి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. వరదలో చిక్కుకున్న తమకి తిండి, పిల్లలకు పాలు, తాగేందుకు మంచి నీరు అందించి కాపాడారని, ఆపదలో ఉన్న తమకు ఆపన్న హస్తం అందించారని వరదబాధితులు కన్నీర పెట్టుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అమర సింహం, అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షులు పి.వి. కృష్ణారెడ్డి, యువ మోర్చ నాయకులు రాజేష్ వర్మ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రహదారిపై నిలిచిన రాకపోకలు

### పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు ఇనగలేరు పొంగటం, మరొక పక్క భారీ వర్షాలకు సంతనూతలపాడు మండలం మాచవరం సమీపంలోని కొండేపి, మద్దులూరు తదితర కేంద్రాలకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి దాదాపుగా 80 శాతం మేరకు దెబ్బతిని సుమారు 20 గ్రాములకు సంబంధించి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా గురువారం మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ, మద్దులూరు గ్రామ అభివృద్ధి నాయకులు నువ్వుల మీరయ్య, మద్దులూరు గ్రామ టిడిపి అధ్యక్షులు ధర్మవరపు శ్రీనివాసరావు తదితరులు పరిశీలించారు.





## నిత్యావసర సరుకులు పంపిణీలో టిడిపి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చేయూత ఇవ్వాలని ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులు గురువారం మండలంలోని డిజిపేట గ్రామంలో టీడీపీ నాయకులు భాదితులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నట్లు అందులో భాగంగా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భరోసా కల్పించి అండగా ఉండాలని నిత్యావసర సరుకులు అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పావలి తిరపతయ్య, తులాబందుల బ్రదర్స్, కె.యాకోబు, అన్నెబొయిన తిరపతయ్య, యేసురత్నం, ప్రసాద్, అబ్దుల్, డీలర్, పంచాయతీ కార్యదర్శి నాయక్, విఆర్వో శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా సిపిఐ

### శివారు కాలనీలలో పర్యటించిన సిపిఐ నాయకులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒగోలు నగరంలోని శివారు కాలనీల ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వరద నీరు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి పరిహారం ఇవ్వాలని, అలాగే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని, శివారు కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలులోని పలు శివారు కాలనీలను సిపిఐ ఒంగోలు నగర బృందం బుధవారం పరిశీలించింది. ఒంగోలు రెండవ డివిజన్లో గుంటూరు రోడ్ లోని ఎంఎన్ఆర్ కేన్సర్ హాస్పటల్ పక్కన గల కార్మిక నగర్ నడుము లోతు నీరులో మునిగిన పరిస్థితిని గమనించి సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు కాలనీకి సందర్శించి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

## ఆధార్, రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా పేదలకు తుఫాను సహాయం అందించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆధార్‌కార్డ్, రేషన్ కార్డులతో సంబంధం లేకుండా అర్హులైన వరద బాధితులు అందరికీ ప్రభుత్వ సహాయం అందించాలని సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగంభవనంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డులు లేని ఎస్టీలు నేటికీ ఉన్నారన్నారు. వీరందరూ తుఫాను బాధితులే అన్నారు. అధికారుల రికార్డుల్లో లేనివారు అన్నారు. వీరిని వెంటనే ప్రభుత్వం గుర్తించి అందరికీ తుఫాను ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కార్యదర్శి నల్లూరి మురళి, మండల కార్యదర్శి ముత్తన అంజయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొలకలూరి సుబ్బారావుకు నేతలు ఘన నివాళి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో జిల్లా ఏపీయూడబ్ల్యుజే కార్యవర్గ సభ్యుడు కొలకలూరి విజయ్ తండ్రి సుబ్బారావు ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. గురువారం ఆయన ఆదరణ కూడికలో పలువురు మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొని పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్, గ్రామ టిడిపి నాయకులు కనగాల రామకృష్ణ, తెలగతోటి జాన్సన్, సామాజిక సేవాకర్త తెలగతోటి శామ్యూల్ మాస్టర్, స్థానిక సీనియర్ జర్నలిస్ట్ కోయి శ్రీహరినాథ్, కత్తి డానియల్, గొర్ల గోపిరాజ్, మున్నంగి వెంకట్రావు, సిపిఎం మండల అధ్యక్షుడు తుమాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శుక్రవారం చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు చైర్ పర్సన్ జి. రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని, కావున వైస్ చైర్మన్ లు, కౌన్సిలరు లు, కోఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.







# ఉగ్రరూపం దాల్చిన గుండ్లకమ్మ

నీట మునిగిన గ్రామాలు, జలదిగ్బంధంతో ఒంగోలు చీరాల రహదారి

దెబ్బతిన్న కనపర్తి ఎత్తిపోతల పథకం

బందోబస్తులో పోలీసులు, పర్యవేక్షణలో అధికారులు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్ : తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు బుధవారం గుండ్లకమ్మ డ్యాం 14 గేట్లు సముద్రానికి నీరు విడుదల చేశారు. మద్దిరాలపాడు, చదలవాడ గ్రామాల మధ్య ఉన్న గుండ్లకమ్మ నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఒంగోలు చీరాల రహదారిపైకి భారీ ఎత్తున నీరు చేరడంతో ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్, నాగులుప్పలపాడు మండల ఎస్సై షేక్ రజియా సుల్తానాలు రహదారిపై రాకపోకలను నిలుపుదల చేసి తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశారు. వరద ప్రభావంతో చిరువానుప్పలపాడు, చదలవాడ, మద్దిరాలపాడు, ఇనమనమెల్లూరు గ్రామాలు నీట మునిగాయి. కాలవలు తెగి కనపర్తి, వినోదరాయునిపాలెం ఎత్తిపోతల పథకం పూర్తిగా దెబ్బతిమదంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక అధికారి జోసఫ్ కుమార్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో రవికుమార్ లు పరిశీలించారు. తీవ్ర వర్షం వలన మండలంలో సాగులో ఉన్న పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వరి చేలల్లో నీరు నిలిచింది. మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగింది దీంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. మరోవైపు మిరప రైతులకు అపాల నష్టం వాటిల్లింది మళ్లీ మొక్కలు నాటుకోవాల్సిన వస్తుందని, ఖర్చులు విపరీతంగా పెరిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉప్పలపాడు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎస్డిఆర్ఎఫ్ బృందాల సహకారంతో వరదలోనే సబ్ స్టేషన్ వద్దకు వెళ్ళి మరమ్మత్తులు చేయించి విద్యుత్ పునరుద్ధరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎర్ర చేలులోని బూత్ నెంబర్ 270 పరిధిలో నివాసం ఉండే షేక్ మాచర్ల మహబూబ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఒక లక్ష 41వేల రూపాయల చెక్కును గురువారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్. హాజీ గౌస్ అందజేశారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలు మేరకు గురువారం సాయంత్రం పార్టీ నేతలుతో కలిసి సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంతోషమే ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో టిడిపి ఎప్పటికీ తోడుంటుంది అని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పార్టీ కృషి కొనసాగుతుందని హాజీ గౌస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మోబినా మౌలాలి, కోడిగుంపల నాయిబ్ రసూల్, షేక్ సలాం, ఖాజా మొహిదీన్, షేక్ పత్తు మస్తాన్, షేక్ చిన్న హజరత్, షేక్ షకీబ్, సిద్ధవటం తిరుపతయ్య, షేక్ ఖాదర్ భాషా, బీబీ, మోబినా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా

పొదిలి, మేజర్ న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిని గురువారం గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు దర్శించుకున్నారు. స్థానిక శ్రావణి ఎస్టేట్లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాజీ ఎమ్మెల్యే అన్నాను ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యక్కలి శేషగిరిరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, శనగపల్లి నాగేశ్వరరావు, నగర పంచాయతీ పట్టణ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ జడ్పిటిసి వి సాయి రాజేశ్వరరావు, తాత సత్యనారాయణ, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు వైకాపా ఇన్చార్జ్ కుందరు నాగార్జున రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక విశ్వనాథపురంలోని కాలేజీ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళి కృష్ణ, జేపీటీసీ సభ్యులు అక్కిదాసరి ఏడుకొండలు, జిల్లా ఆర్టీఐ విభాగం మండలపు శ్రీనివాసులు రెడ్డి ( సిసికేఅర్) నియోజకర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవ రెడ్డి, వైసీపీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ నూర్జహాన్, మండల పార్టీ ఉప్పఅధ్యక్షులు వేమన వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా ప్రచారం విభాగం కార్యదర్శి రెడ్డం వెంకటరెడ్డి, ధర్నాల చిన్న నారాయణ రెడ్డి, అనికల



ఈశ్వర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ చోటా కాసిం, పొదిలి టౌన్ యూత్ అధ్యక్షులు షేక్ బాజీ, షేక్ మస్తాన్‌వలి, వాలంటీర్ విభాగం అధ్యక్షులు మారవతు వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ కార్యదర్శి వర్షం ఫిరోజ్, ఎస్డి మస్తాన్ వలి, షేక్ ముజుబుర్ రెహ్మాన్, కల్లం సుబ్బారెడ్డి, కారుమూరి వెంకటేశ్వర్లు రెడ్డి, చెక్కర శ్రీధర్ రెడ్డి, ముళ్ల మన్సూర్, తదితరులు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.